SAMAYAM
epaper.samayamdaily.net
APTEL/2006/18267
# సమయం
మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.
ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

సంపుటి : 18 సంచిక : 319 ఎడిటర్ : విక్రం కుమార్ మంగళవారం 29, జులై 2025 ప్రచురణ : హైదరాబాద్ పేజీలు: 8 వెల: రూ.5

# రక్తం, నీళ్లు కలవవన్నారు..
# మరి పాక్‌తో క్రికెట్ ఎలా ఆడతారు?
## : అసదుద్దీన్ ఒవైసీ

- లోక్‌సభలో కేంద్రంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన అసదుద్దీన్ ఒవైసీ
- పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడటాన్ని తీవ్రంగా తప్పుబట్టిన ఎంఐఎం చీఫ్
- కాల్పుల విరమణను అమెరికా అధ్యక్షుడు ప్రకటించడంపై మండిపాటు
- చైనా, పాక్‌తో పోలిస్తే మన సైనిక సామర్థ్యంపై ప్రశ్నలు

**జులై 28, సమయం న్యూస్** :పాకిస్థాన్‌తో ఒకవైపు ఉద్రిక్తతలు కొనసాగిస్తూనే, మరోవైపు వారితో క్రికెట్ ఎలా ఆడతారని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రశ్నించారు. "రక్తం, నీళ్లు కలిసి ప్రవహించవు" అని చెప్పిన ప్రభుత్వం, ఏ ప్రాతిపదికన వారితో క్రికెట్ మ్యాచ్‌లు ఆడేందుకు సిద్ధమవుతోందని ఆయన నిలదీశారు. సోమవారం లోక్‌సభలో 'ఆపరేషన్ సిందూర్'పై జరిగిన చర్చలో ఒవైసీ జోక్యం చేసుకుని, ప్రభుత్వ ద్వంద్వ వైఖరిపై ఘాటు విమర్శలు చేశారు. పాకిస్థాన్ ఆధారిత ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం జరిపిన దాడులను ప్రశంసిస్తూనే, ప్రభుత్వ వ్యూహాత్మక విధానాల్లోని లోపాలను ఒవైసీ

తరువాయి 2లో





# హైదరాబాద్‌లో చిరుత సంచారం..
## సీసీ కెమెరాల్లో దృశ్యాలు

- గోల్కొండలోని ఇబ్రహీంబాగ్ మిలిటరీ ప్రాంతంలో చిరుత
- రోడ్డు దాటుతున్న దృశ్యాలు కెమెరాలో నిక్షిప్తం
- బోన్లకు దొరకకుండా తప్పించుకొని తిరుగుతున్న చిరుత

**జులై 28, సమయం న్యూస్** : తెలంగాణ రాజధాని హైదరాబాద్ నగరంలో చిరుతపులి సంచారం కలకలం రేపుతోంది. గోల్కొండలోని ఇబ్రహీంబాగ్ మిలిటరీ ప్రాంతంలో చిరుతపులి రోడ్డు దాటుతున్న దృశ్యాలు సీసీ కెమెరాకు చిక్కాయి. తారామతి వెనుక భాగం నుంచి మూసీ నది వైపు చిరుత వెళ్లినట్లు గుర్తించారు. ఈ విషయంపై అటవీశాఖ

తరువాయి 2లో



# భారత్-పాకిస్థాన్ సహా
# ఆరు యుద్ధాలు ఆపేశాను

- ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు
- భారత్-పాక్ యుద్ధంలో జోక్యం చేసుకున్నానని మరోసారి ట్రంప్ వ్యాఖ్య
- నేను లేకుంటే ఆరు పెద్ద యుద్ధాలు జరిగేవన్న ట్రంప్
- యుద్ధం చేస్తే వాణిజ్య ఒప్పందాలు కుదర్చుకోనని చెప్పానని వ్యాఖ్య

**జులై 28, సమయం న్యూస్** : 'ఆపరేషన్ సిందూర్' నిలిచిపోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు పాత పాట పాడారు! భారత్‌పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తలెత్తినప్పుడు తాను సరైన సమయంలో జోక్యం చేసుకున్నానని వ్యాఖ్యానించారు. తాను జోక్యం చేసుకోకపోతే రెండు దేశాలు ఈపాటికి యుద్ధం

తరువాయి 2లో

# రూ. కోటి పరిహారం ఇస్తానని
# రేవంత్ రెడ్డి చెప్పారు కానీ : హరీశ్ రావు ఆగ్రహం

- సిగాచీ పరిశ్రమ ప్రమాద బాధితులకు పరిహార అందలేదన్న హరీశ్ రావు
- బాధిత కుటుంబాలకు న్యాయం జరగాలని అదనపు కలెక్టర్‌ను కలిసిన హరీశ్ రావు
- పరిహారం అందకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారన్న మాజీ మంత్రి



2లో

# సెప్టెంబర్ 22 నుంచి ఇంద్రకీలాద్రిపై దేవీ నవరాత్రి ఉత్సవాలు..

2లో



# స్వప్రయోజనాలకు
# ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం

- సిట్ ముందుకు హాజరైన ప్రవీణ్ కుమార్
- బీఆర్ఎస్‌పై ఆరోపణల్లో యూటర్న్

2లో

## వేగవంతమైన ట్రాన్స్ ఫర్మేషన్ కోసం
# సింగపూర్ తో కలసి పనిచేస్తాం



- సింగపూర్ లో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ తదితరుల పర్యటన
- నైపుణ్యాభివృద్ధిపై రౌండ్ టేబుల్ సమావేశం
- కీలక ప్రసంగం చేసిన నారా లోకేశ్

**జులై 28, సమయం న్యూస్** : వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి సాంకేతిక యుగంలో సంప్రదాయ విద్యా విధానం సరిపోదని, నాలుగో పారిశ్రామిక విప్లవం కేవలం సాంకేతిక నైపుణ్యాలను మాత్రమే కాకుండా, సంక్లిష్ట సమ స్యలను పరిష్కరించగల సామర్థ్యాలను కూడా కోరుకుంటుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్

తరువాయి 2లో

# క్రీడలతో పర్యాటక, వాణిజ్య రంగాల వృద్ధి సాధ్యం
## సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్లో సీఎం చంద్రబాబు




- సింగపూర్ లో సీఎం చంద్రబాబు రెండో రోజు పర్యటన
- సింగపూర్ స్పోర్ట్స్ స్కూలును సందర్శించిన చంద్రబాబు బృందం
- చంద్రబాబు వెంటే బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, మంత్రులు, అధికారులు

**జులై 28, సమయం న్యూస్** : క్రీడలతోనూ పర్యాటక వాణిజ్య రంగాల్లో వృద్ధి సాధ్యమని...అందుకే ఆంధ్రప్రదేశ్‌లో క్రీడలకు అత్యధిక ప్రాధానత్య ఇస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అత్యుత్తమ క్రీడాకారుల్ని తయారు చేయటంతో పాటు క్రీడా సదుపాయాలు, పెట్టుబడులను ఆకర్షిం చేలా ఏపీ స్పోర్ట్స్ పాలసీ తీసుకువచ్చామని అన్నారు. సోమవారం నాడు సింగపూర్ పర్యటనలో రెండో రోజున సీఎం చంద్రబాబు ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపిచంద్, మంత్రులు, అధికారులతో కలిసి సింగపూర్ స్పోర్ట్స్ స్కూలును సందర్శించారు. అత్యుత్తమ క్రీడాకారులను తయారు చేయటంతో పాటు వినోదం, పర్యాటకం, వాణిజ్య కార్య కలాపా లకు కేంద్రాలుగా స్పోర్ట్స్ స్కూళ్లు ఉండాలని సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపాల్ ఓంగ్ కిమ్ సూన్‌తో ముఖ్యమంత్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేయాలన్న సంకల్పంతో తాము పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తున్నట్టు చెప్పారు. ఏపీలో ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్న క్రీడా రిజర్వేషన్లను 2 నుంచి 3 శాతానికి పెంచామని,

తరువాయి 2లో

## భారత్‌పాకిస్థాన్ సహా ఆరు యుద్ధాలు ఆపేశాను

(మొదటిపేజీ తరువాయి)

చేస్తూ ఉండేవని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో కలిసి ఆయన స్కాట్లాండ్‌లో మీడియాతో మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో ప్రపంచవ్యాప్తంగా తాను ఆరు యుద్ధాలను నివారించానని చెప్పుకొచ్చారు. ప్రపంచవ్యాప్తంగా పలుచోట్ల కాల్పుల విరమణలు కొనసాగుతున్నాయని ట్రంప్ పేర్కొన్నారు. "నేనే లేకుంటే ఆరు పెద్ద యుద్ధాలు జరుగుతుండేవి. ఇందులో భారత్‌పాకిస్థాన్ అతి పెద్దది. ఎందుకంటే ఈ రెండు అణ్వస్త్ర దేశాలు. ఒకవేళ అణ్వస్త్రాలు ప్రయోగిస్తే యుద్ధం విస్తరించడం, అణుధూళి వ్యాప్తి వంటి ఘోర పరిస్థితులు ఉండేవి. భారత్, పాక్ దేశాలకు చెందిన నేతలు నాకు బాగా తెలుసు. యుద్ధం చేసుకోవాలనుకుంటే వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోనని స్పష్టం చేశాను" అని పునరుద్ఘాటించారు. భారత్‌పాక్ యుద్ధాన్ని తానే ఆపానని ట్రంప్ ఇదివరకే పలుమార్లు వ్యాఖ్యానించారు.

## హైదరాబాద్‌లో చిరుత సంచారం..

(మొదటిపేజీ తరువాయి)

అధికారులు గోల్కొండ పోలీసులకు సమాచారం అందించారు. గత కొన్ని రోజులుగా మంచిరేవుల, నార్సింగి ప్రాంతాల్లో చిరుత సంచరిస్తున్నట్లు సమాచారం. గ్రేహౌండ్స్ ప్రాంతంలో అధికారులు నాలుగు బోన్లు, ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. అయితే, ఆ చిరుతపులి బోన్లకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతోంది. ప్రస్తుతం ఇబ్రహీంబాగ్ ప్రాంతంలో సంచరిస్తూ సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తమైంది.

## రూ. కోటి పరిహారం ఇస్తానని రేవంత్ రెడ్డి చెప్పారు కానీ: హరీశ్ రావు ఆగ్రహం

సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ. కోటి పరిహారం అందేలా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని, కానీ రోజులు గడుస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. సిగాచీ బాధిత కుటుంబాలకు ఇప్పటికీ పరిహారం అందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సిగాచీ ప్రమాద బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలంటూ ఆయన సంగారెడ్డి అదనపు కలెక్టర్‌ను కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పరిహారం అందలేదని బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. పరిహారం ఎప్పుడు ఇస్తారని వారు నిలదీస్తున్నారని హరీశ్ రావు ప్రశ్నించారు. పరిహారం కోసం అధికారులను కలిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆరోపించారు. కొన్ని కుటుంబాలకు లక్ష రూపాయలు మాత్రమే పరిహారం అందిందని ఆవేదన వ్యక్తం చేశారు. మృతులు, క్షతగాత్రుల వివరాలను ఇంకా ప్రకటించలేదని విమర్శించారు. ఎంతమందికి పరిహారం ఇచ్చారో అధికారికంగా చెప్పాలని డిమాండ్ చేశారు.



## ఇంద్రకీలాద్రిపై దేవీ నవరాత్రి ఉత్సవాలు..

బెజవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన వివరాలను ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈవో) శీనానాయక్ వెల్లడించారు. ఈ ఏడాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంద్రకీలాద్రిపై సెప్టెంబర్ 22 నుంచి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతాయని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సెప్టెంబర్ 29న అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని పేర్కొన్నారు. ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని సెప్టెంబర్ 22న బాలా త్రిపుర సుందరిగా, 23న గాయత్రీ దేవి, 24 అన్నపూర్ణ దేవి సెప్టెంబర్ 25న కాత్యాయని దేవి, 26న మహాలక్ష్మి అలంకారం, 27న లలితా త్రిపుర సుందరి, 28న మహా చండీ దేవి, 29న సరస్వతి దేవి, 30న దుర్గాదేవిగా అలంకరిస్తారని స్థానాచార్యులు శివప్రసాద్ శర్మ తెలిపారు. అక్టోబర్ 2వ తేదీన ఉదయం 9 గంటల 30 నిమిషాలకు పూర్ణాహుతి కార్యక్రమం జరుగుతుంది. అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు కృష్ణా నదిలో హంసవాహక తెప్పోత్సవం నిర్వహిస్తామని ఈవో శీనానాయక్ వివరించారు.

## యెమెన్ కీలక నిర్ణయం.. భారతీయ నర్సు నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దు!



యెమెన్: యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటున్న భారతీయ నర్సు నిమిష ప్రియ కు భారీ ఊరట లభించింది. ఆమె ఉరిశిక్షను రద్దు చేసేందుకు యెమెన్ అధికారులు నిర్ణయించారు. సోమవారం అర్ధరాత్రి ఈ నిర్ణయం వెలువడింది. ఈ మేరకు భారత గ్రాండ్ ముఫ్తీ, సున్నీ లీడర్ కాంతపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ కార్యాలయం నుంచి ఈ ప్రకటన వెలువడింది. అయితే భారత విదేశాంగ శాఖ నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ నిర్ణయానికి ముందు యెమెన్ రాజధాని సనాలో అత్యున్నత సమావేశం జరిగింది. ఈ భేటీలో ఉత్తర యెమెన్ అధికారులు, అంతర్జాతీయ దౌత్య ప్రతినిధులు పాల్గొన్నట్లు మీడియా వర్గాలు వెల్లడించాయి. నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దుకోసం భారత గ్రాండ్ ముఫ్తీ విజ్ఞప్తి మేరకు యెమెన్‌లోని సూఫీ ముఖ్య పండితుడు అయిన షేక్ హబీబ్ ఒమర్ బిన్ హఫీజ్ ఒక బృందాన్ని చర్చల కోసం నియమించారు. మరోవైపు అబుబాకర్ ముస్లియార్ ఉత్తర యెమెన్ ప్రభుత్వంతో పాటు అంతర్జాతీయంగా మధ్యవర్తిత్వం జరిపారు. దీంతో చర్చలు ఫలించడంతో ఆమె ఉరిశిక్ష రద్దుకు యెమెన్ అంగీకరించినట్లు ముఫ్తీ కార్యాలయం తెలిపింది. అబుబాకర్ ప్రకటనను యెమెన్‌లోని యాక్షన్ కౌన్సిల్ ఫర్ తలాల్ మహదీస్ జస్టిస్ ప్రతినిధి సర్హాన్ షంశాన్ అల్ విశ్వాబి ఈ ప్రకటనను ధ్రువీకరించారు. మత పండితుల బలమైన చొరవతోనే నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దు అయినట్లు పేర్కొన్నారు. అయితే ఆమె విడుదలపై అతను స్పష్టమైన ప్రకటన చేయలేదు. నిమిష ప్రియ జైలు నుంచి విడుదల కావడమా లేదా జీవితఖైదు పడే అవకాశం ఉందా అనేది తెలియదన్నారు. అయితే మరణించిన యెమెన్ పౌరుడు తలాల్ అబ్దో మహదీ కుటుంబ సభ్యులతో చర్చల అనంతరం తదుపరి నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. యెమెన్ జాతీయుడి హత్యకేసులో నిమిషకు మరణశిక్ష పడిన సంగతి తెలిసిందే. నిమిష, బాధిత కుటుంబాలు పరస్పర అంగీకారానికి వచ్చి కేసును పరిష్కరించుకునేందుకు మరింత సమయం ఇవ్వాలని యెమెన్ ప్రభుత్వాన్ని భారత్ పలుమార్లు కోరడంతో జులై 16న అమలు కావాల్సిన మరణశిక్షను వాయిదా పడింది. అప్పటి నుంచి యెమెన్ అధికారులతో భారత ప్రభుత్వం చర్చలు జరుపుతోంది.

## క్రీడలతో పర్యాటక, వాణిజ్య రంగాల వృద్ధి సాధ్యం

(మొదటిపేజీ తరువాయి)



అలాగే ఒలింపిక్స్, ఏషియన్ గేమ్స్, వరల్డ్ చాంపియన్ షిప్స్, నేషనల్ గేమ్స్ లో పతకాలు సాధించిన వారికి ఇచ్చే ప్రోత్సాహకాన్ని భారీగా పెంచామన్నారు. ఒలంపిక్స్‌లో బంగారు పతకం సాధించిన వారికి రూ.7 కోట్లు, రజతం సాధిస్తే రూ.5 కోట్లు, కాంస్య పతకం పొందిన వారికి రూ.3 కోట్లు ఇస్తున్నట్టు చెప్పారు. ఒలింపిక్, ఏషియన్ గేమ్స్‌లో పతకాలు సాధించిన వారికి గ్రూప్ 1 ఉద్యోగాలు ఇస్తున్నట్టు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. దీంతో పాటు క్రీడలకు ప్రాధాన్యత కల్పించేలా అమరావతిలో స్పోర్ట్స్ సిటీ నిర్మాణం చేపడుతున్నట్టు వెల్లడించారు. తిరుపతి, వైజాగ్, అమరావతిలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తామని వివరించారు. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ తరహాలోనే కడప, విజయవాడ, విజయనగరంలో క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు చెప్పారు.

**12వ ఏట నుంచే క్రీడల్లో శిక్షణ**

ప్రపంచ స్థాయి క్రీడా కేంద్రంగా సింగపూర్‌ని తీర్చిదిద్దేందుకు సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ప్రయత్నిస్తున్నట్టు ఆ సంస్థ ప్రిన్సిపల్ ఓంగ్ కిమ్ సూన్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ లో హైపెర్ఫార్మన్స్ స్పోర్ట్స్ సిస్టంను అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఇందుకు ఉన్నత ప్రమాణాలు, అత్యున్నత పనితీరు కలిగిన వ్యవస్థలను రూపొందించుకున్నామని అన్నారు. క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు స్పోర్ట్స్ స్కూల్లో అడ్మిషన్ ఇచ్చేలా నిబంధనలు రూపొందించామని చెప్పారు. విద్యార్థులకు 12 ఏళ్లు వచ్చిన తర్వాతే అడ్మిషన్లు ఇచ్చి క్రీడల్లో తర్ఫీదు ఇస్తున్నట్టు.. అలాగే జాతీయ క్రీడా అసోసియేషన్లు, అకాడమీలతో స్పోర్ట్స్ స్కూల్‌ని అనుసంధానించామని ఓంగ్ కిమ్ సూన్ సీఎం చంద్రబాబుకు తెలిపారు.

## వేగవంతమైన ట్రాన్స్ ఫర్మేషన్ కోసం సింగపూర్ తో కలిసి పనిచేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. సింగపూర్ లో 'నైపుణ్యాల నుంచి సామర్థ్యాలకు శ్రామికశక్తి పరివర్తనను వేగవంతం చేయడం' అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, డైనమిక్ వాతావరణంలో సవాళ్లను స్వీకరించే, నూతనన అంశాలను ఆవిష్కరించే, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం యువతకు అవసరమని ఉద్ఘాటించారు.

**ఆవిష్కరణలకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్**

ఆంధ్రప్రదేశ్‌ను ఆవిష్కరణలకు కేంద్రంగా, శ్రామిక శక్తి పరివర్తనలో అగ్రగామిగా నిలబెట్టేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని లోకేశ్ తెలిపారు. యువతను కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా, భవిష్యత్తుకు అవసరమైన నైపుణ్యాలతో సిద్ధం చేస్తున్నామని చెప్పారు. అంతర్జాతీయ సాంకేతిక మార్పులకు అనుగుణంగా రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో నైపుణ్యాభివృద్ధి కోర్సులను ప్రవేశపెడుతున్నామని, సంప్రదాయ విద్యా విధానానికి స్వస్తి పలకాలని, పాఠ్యప్రణాళికలో సమూల మార్పులు తీసుకురావాలని పిలుపునిచ్చారు. పరిశోధన, ఆవిష్కరణలు, విద్యార్థి మార్పిడి కార్యక్రమాలు, వ్యవస్థాపకతపై సింగపూర్ విశ్వవిద్యాలయాలతో కలిసి పనిచేయడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు.

*** సింగపూర్ నుంచి పాఠాలు: నిరంతర అభ్యాసం మరియు నైపుణ్య విశ్వవిద్యాలయాలు**

నైపుణ్యాన్ని ఉపయోగించుకోవడం, శ్రామిక శక్తి అభివృద్ధి, ముఖ్యంగా జీవితకాల అభ్యాస రంగంలో సింగపూర్ ప్రపంచవ్యాప్తంగా అగ్రగామిగా ఉందని లోకేశ్ ప్రశంసించారు. నాన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్సిటీ, సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ సోషల్ సైన్సెస్ వంటి సంస్థలు నిరంతర విద్య, నైపుణ్యాల పెంపుదలకు ప్రాధాన్యత ఇచ్చే కార్యక్రమాలను ప్రారంభించాయని ఆయన గుర్తు చేశారు. NTUలో అసోసియేట్ ప్రొఫెసర్ సియా సీవ్ కీన్, SUSSలో డాక్టర్ యాప్ మీన్ షెంగ్ అభివృద్ధి చేసిన నమూనాల మాదిరిగానే ఆంధ్రప్రదేశ్‌లో జీవితకాల అభ్యాసంపై దృష్టిసారించే నైపుణ్య విశ్వవిద్యాలయాలను స్థాపించే ప్రక్రియను ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు.

*** పరిశ్రమ-విద్యా సంస్థల సహకారం: నైపుణ్య అంతరాన్ని తగ్గించడం**

సింగపూర్ విద్యా వ్యవస్థ బలాల్లో పరిశ్రమ విద్యా రంగ సహకారం ముఖ్యమైందని లోకేశ్ పేర్కొన్నారు. సింగపూర్ మేనేజ్‌మెంట్ యూనివర్సిటీ, సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ డిజైన్ వంటి సంస్థలు పరిశ్రమ అవసరాలను తమ పాఠ్యాంశాల్లో విజయవంతంగా చేర్చాయని, విద్యార్థులు విద్యాపరంగా నైపుణ్యం కలిగి ఉండటమే కాకుండా పరిశ్రమలకు సిద్ధంగా ఉండేలా తయారుచేస్తున్నాయని ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు సంయుక్తంగా పాఠ్యాంశాలు, ఇంటర్న్‌షిప్‌లు, పరిశోధన ప్రాజెక్టులను రూపొందించేలా ఇండస్ట్రీవిద్యారంగ కన్సార్టియం ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామని లోకేశ్ తెలిపారు. విద్యారంగం, పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించే నమూనాలను అభివృద్ధి చేయడానికి SMU, SUTDలతో కలిసి పనిచేయడానికి ఆసక్తిగా ఉన్నామని ఆయన వెల్లడించారు.

*** నైపుణ్యాభివృద్ధి మిషన్ మరియు అంతర్జాతీయ భాగస్వామ్యాలు**

సింగపూర్‌లోని స్కిల్స్‌ఎస్‌జి వెంచర్స్ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించిందని లోకేశ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఉద్భవిస్తున్న సాంకేతికతలు వంటి రంగాలలో యువతలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు నైపుణ్యాభివృద్ధి మిషన్‌ను అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. తమ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అభివృద్ధి చేయడానికి స్కిల్స్‌ఎస్‌జి వెంచర్స్ సహకారాన్ని కోరుతున్నామని లోకేశ్ ప్రకటించారు. ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ రిజిస్ట్రార్ ఆర్. రాజారామ్, నన్యాంగ్ టెక్నాలజీ యూనివర్సిటీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ సియా స్యూ, సింగపూర్ మేనేజ్‌మెంట్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ప్రదీప్ రెడ్డి, సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ డిజైన్ చైర్ ప్రొఫెసర్ రాజేష్ ఎలర మోహన్, సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ సోషల్ సైన్స్ అసోసియేట్ ప్రొఫెసర్ యాప్ మీన్ షెంగ్, స్కిల్ ఎస్ఎస్ జి వెంచర్స్ బిజినెస్ డెవలప్‌మెంట్ డైరెక్టర్లు చెన్, హాంగ్ సియాంగ్ పాల్గొన్నారు.

## స్వప్రయోజనాలకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం

హైదరాబాద్, జూలై28: ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మాజీఐపిఎస్, బిఆర్ఎస్‌నేత యూటర్న్ తీసుకున్నారు. అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్‌పై ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌ను బీఆర్ఎస్ రాజకీయంగా వాడుకోలేదని ఇప్పుడు మాట మార్చారు. బీఆర్ఎస్‌కి అనుకూలంగా స్టేట్‌మెంట్ ఇచ్చారు. అప్పటి ఫిర్యాదుపై వాంగ్మూలం ఇవ్వమంటే , సీఎం రేవంత్‌రెడ్డిపై ఆయన ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులు, తన ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నట్లు సిట్‌కి ఫిర్యాదు చేశారు. డార్క్ వెబ్‌సైట్‌లో టూల్స్ ఉపయోగించి ప్రైవేటు వ్యక్తులతో ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నట్లు ఫిర్యాదు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్‌ను పావుగా వాడుకుంటోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రవీణ్ కుమార్ విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో (చారణకు మాజీ పోలీస్ ఉన్నతాధికారి, బీఆర్ఎస్ కీలక నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సోమవారం హాజరయ్యారు. విచారణకు హాజరై వాంగ్మూలం ఇవ్వాలని ప్రవీణ్ కుమార్‌కి సిట్ అధికారులు రెండు సార్లు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. తన ఫోన్ బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాక్ చేస్తోందని, ఫోన్ ట్యాపింగ్‌కి పాల్పడుతోందని గతంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో ప్రవీణ్ కుమార్ ఈసీ, డీజీపీకి ఫిర్యాదు చేశారు. ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు ఆధారంగానే సిట్ అధికారులు విచారణకు పిలిపించారు. ప్రవీణ్ కుమార్ స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు సిట్ అధికారులు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రవీణ్ కుమార్ ఫోన్ ట్యాప్ అయినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రవీణ్ కుమార్ స్టేట్‌మెంట్ ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా లేదా అనుకూలంగా ప్రవీణ్ కుమార్ వాంగ్మూలం ఇచ్చాడా అనేది చర్చనీయాంశంగా మారింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రవీణ్ కుమార్ యూటర్న్ తీసుకున్నారు. గతంలో బీఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్ చేస్తోందని, కేసీఆర్ తన ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నాడని ఫిర్యాదు చేశారు. ప్రవీణ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదుపై పంజాగుట్టలో ఎఫ్ఐఆర్ నమోదైంది. పంజాగుట్టలో నమోదైన ఎఫ్ఐఆర్‌పై ప్రవీణ్ కుమార్ నుంచి వాంగ్మూలం తీసుకున్నారు సిట్ అధికారులు. యాపిల్ మొబైల్‌కి అలర్ట్ మెసేజ్ రావడంతో గతంలో ఫిర్యాదు చేశానని ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## రక్తం, నీళ్లు కలవవన్నారు.. మరి పాక్‌తో క్రికెట్ ఎలా ఆడతారు?

ఎత్తిచూపారు. పాక్‌తో వాణిజ్య సంబంధాలు, సరిహద్దు రాకపోకలు నిలిపివేసినప్పుడు, క్రీడా, సాంస్కృతిక సంబంధాలను కూడా ఎందుకు రద్దు చేయరని ఆయన ప్రశ్నించారు. ఈ ద్వంద్వ వైఖరి, ఉగ్రవాదంపై దేశం తీసుకుంటున్న సీరియస్ వైఖరిని బలహీనపరుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. భారతదేశ సార్వభౌమత్వంపైనా ఒవైసీ కీలక ప్రశ్నలు లేవనెత్తారు. "వైట్ హౌస్‌లో కూర్చున్న ఓ శ్వేతజాతీయుడు కాల్పుల విరమణ గురించి ప్రకటిస్తాడు. ఇదేనా మీ జాతీయవాదం?" అంటూ అమెరికా అధ్యక్షుడి ప్రకటనపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతదేశం ఒక సార్వభౌమ దేశమని, మన వ్యూహాత్మక నిర్ణయాలను బయటి శక్తులు నిర్దేశించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. రక్షణ రంగ సన్నద్ధతపై కూడా ఒవైసీ ఆందోళన వ్యక్తం చేశారు. ఫైటర్ జెట్ల కోసం ఫ్రాన్స్ సోర్స్ కోడ్‌లను ఇవ్వడానికి నిరాకరించిందా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మనకు 42 స్క్వాడ్రన్లు మంజూరైతే కేవలం 29 మాత్రమే పనిచేస్తున్నాయని, పాకిస్థాన్‌కు 25 స్క్వాడ్రన్లు ఉండగా, చైనా వద్ద 50కి పైగా స్క్వాడ్రన్లు, అత్యాధునిక జలాంతర్గాములు ఉన్నాయని గుర్తుచేశారు. పాకిస్థాన్‌కు చైనా ఆయుధాలు సరఫరా చేసిందా అనే విషయంపై ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని, దీనిపై దౌత్యపరంగా ఎందుకు నిరసన తెలపలేదని నిలదీశారు.

## మహిళలకు ఉచిత బస్సు.. జిల్లా సరిహద్దులు దాటి వర్తింపజేసే యోచన: ఏపీఎస్ ఆర్టీసీ ఎండీ

వెంకటగిరి: ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం జిల్లా సరిహద్దులు దాటి వర్తింపజేసే అవకాశముందని ఏపీఎస్ ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తిరుపతి జిల్లా వెంకటగిరిలో ఆర్టీసీ ఎండీ పర్యటించారు. స్థానిక బస్టాండ్, డిపో కార్యాలయాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ద్వారకా తిరుమలరావు మీడియాతో మాట్లాడుతూ.. త్వరలో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి వస్తుందన్నారు. ఆర్టీసీ పరంగా ఎలాంటి లోపాలు లేకుండా ఉండేందుకు జోన్ల వారీగా సమీక్ష జరిపామని తెలిపారు. పల్లె వెలుగుతో పాటు ఎక్స్‌ప్రెస్‌ల్లోనూ మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం యోచిస్తోందన్నారు. దీనికి సంబంధించిన అన్ని అంశాలపై ప్రతి నెలా సీఎం సమీక్షిస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి 750 ఎలక్ట్రిక్ బస్సులు మంజూరయ్యాయని.. మరో 600 బస్సులు ఇచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. రాష్ట్రంలోని అన్ని బస్టాండ్లకు కొత్తగా రంగులు వేస్తున్నామని.. ప్రయాణికులకు కుర్చీలు, ఫ్యాన్ల ఏర్పాటు సహా ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.



## నిజామాబాద్ ను గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుద్దాం

* **ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**

నిజామాబాద్, జూలై 28(సమయం న్యూస్).: నిజామాబాద్ ను గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుద్దామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ పిలుపునిచ్చారు. వన మహోత్సవంలో భాగంగా సోమవారం నగరంలోని మారుతీనగర్ లో ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ, పచ్చదనాన్ని పెంపొందిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు వీలుగా ప్రభుత్వం వన మహోత్సవం ద్వారా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తోందని అన్నారు. కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల వారు ఈ బృహత్తర కార్యంలో భాగస్వాములై వన మహోత్సవంను విజయవంతం చేయాలని సూచించారు. మొక్కలు నాటడం వల్ల ప్రాణికోటికి స్వచ్ఛమైన గాలి లభించడంతో పాటు భవిష్యత్ తరాలు ఆరోగ్యకరమైన జీవనాలు వెళ్ళదీసేందుకు మొక్కలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఈ ఏడాది 51లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నందున, పూర్తి స్థాయి లక్ష్య సాధనకు సమిష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఇళ్ల వద్ద మొక్కలు నాటే వారికి కూడా ప్రభుత్వం తరపున ఉచితంగా మొక్కలు అందించడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నుడా ఛైర్మన్ కేశ వేణు, ఇంచార్జి డీఎఫ్ఓ నిఖిత, అదనపు కలెక్టర్ అంకిత్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ డివిజనల్ ఫారెస్ట్ అధికారి సుధాకర్, వివిధ శాఖల అధికారులు, ఆయా పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.



ఈ రోజు 40 వ డివిజన్ ఇంచార్జి పూజారి విజయ్ గారు మరియు బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ వేల్పుగొండ నర్సింగాం గార్ల జన్మదిన పురస్కరించుకొని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన గ్రేటర్ వరంగల్ తొలి మేయర్ మరియు వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు శ్రీ నన్నపునేని నరేందర్ గారు ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ తుమికి రమేష్ బాబు మరియు 32 డివిజన్ అధ్యక్షులు పాగాకు సందీప్ గారు కూడా pమాజీ డైరెక్టర్ మోడం ప్రవీణ్ మరియు 32 డివిజన్ యువజన నాయకులు సాయి సింగ్ మరియు 40 డివిజన్ బైరి వంశీ 23 డివిజన్ యువజన నాయకులు కే వెంకటేష్ మరి 33 డివిజన్ బాబుమియా 40 డివిజన్ నరసింహ మరియు రంజిత్, కలీం శుభాకాంక్షలు తెలియజేసినారు

*- వరంగల్, సమయం న్యూస్*



ఈరోజు 33 వ డివిజన్ లోని పెరిక వాడలో ప్రతాపరుద్ర కమిటీ హాల్లో జర్నలిస్టు చిట్టోజు శ్రీనివాస్ గారి తల్లి గారు పరమపదించినారు కావున ఈ రోజున వారి దశదిన కర్మకు హాజరై వారినీ పరామర్శించడం జరిగింది నాతో పాటుగా ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు కూడా హాజరైనారు
33 వ డివిజన్ కార్పొరేటర్ ముస్కమల అరుణ సుధాకర్

*- వరంగల్, సమయం న్యూస్*



## మా కుమార్తె వివాహానికి హాజరుకండి

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ని ఆహ్వానించిన నిర్మల జయప్రకాశ్ రెడ్డి**

పటాన్ చెరు, జులై 28, సమయం న్యూస్ : ఆగస్టు 7వ తేదీన సంగారెడ్డి లోని రామ మందిరంలో నిర్వహించనున్న తమ కుమార్తె వివాహానికి హాజరుకావాలని కోరుతూ పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డి ఆహ్వానించారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో జగ్గారెడ్డి సతీమణి శ్రీమతి తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తప్పకుండా ఈ వివాహానికి కుటుంబ సమేతంగా హాజరైతానని తెలిపారు.

# బస్తీ దవాఖానా ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా..

ఆదిలాబాద్, జులై,28(సమయం న్యూస్) : సోమవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికంగా జిల్లా కేంద్రంలోని కే ఆర్ కే కాలనీ లో ఉన్న బస్తీ దవాఖాన - ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో దవాఖానలో సరిపడినంత మందుల స్టాక్ ఉందో లేదో అనే విషయాన్ని పరిశీలించారు. అలాగే రోగులకు అందుతున్న వైద్య సేవల నాణ్యత పై అధికారులను ప్రశ్నించారు. దవాఖాన నిర్వహణకు సంబంధించిన రిజిస్టర్లను, రోగుల నమోదు వివరాలను, ఔషధాల జాబితాను, స్టోర్ రూమ్, అటెండెన్స్ రిజిస్టర్,, ప్రయోగశాల పరీక్షలు నమోదు చేస్తున్నది లేనిది,



మందులు ప్రాపర్ గా ఉన్నాయా లేవా, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉన్నాయా లేదో చెక్ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడుతూ వైద్యసేవలు అందిస్తున్న తీరును అడిగి తెలుసుకొని, వర్షాకాలం లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రత పాటిస్తూ శుభ్రంగా ఉనాడాలని సూచించారు వైద్యసిబ్బంది తో మాట్లాడి, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే దిశగా కొన్ని సూచనలు చేశారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలులో పారదర్శకత, సమర్థత ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.





# పోదాంపదా.. నాగమ్మ జాతర...

* **నేడే గాడిచర్లపల్లిలో నాగుల పంచమి నాగమ్మ జాతర**
* **నాగమ్మ దర్శనం కోసం భారీగా తరలిరానున్న భక్తజనం**
* **అమ్మవారిని దర్శించుకోనున్న పలువురు ప్రముఖులు**
* **సర్వాంగ సుందరంగా ముస్తాబైన కోటిపడగల సంతాన నాగదేవత ఆలయం**



సిద్ధిపేట : భక్తుల కొంగు బంగారం... కోరి కొలిచిన వారికి కోటి వరాలు కురిపించే కల్పవల్లి.... కోటి పడగల సంతాన నాగదేవత. సిద్దిపేట పట్టణంలోని గాడిచర్లపల్లిలో కొలువుదీరిన ప్రత్యక్ష దైవం. శ్రావణ మాసం నాగుల పంచమి పర్వదినం సందర్భంగ ఆలయ వ్యవస్థాపకులు కంకణాల (ఇటుక)దశరథం స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాగమ్మ జాతర లో నాగదేవత ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వనుంది.. కోటి పడగల సంతాన నాగదేవత కు ప్రతి ఏటా శ్రావణమాసం నాగుల పంచమి సందర్భంగ నాగమ్మ జాతర' ను ఘనంగా నిర్వహించడం అనవాయతీగా వస్తుంది. ఆలయ వ్యవస్థాపకులు కంకణాల దశరథం స్వామి ఆధ్వర్యంలో నాగమ్మ జాతర కోసం ఏర్పాట్లు పూర్తి అయ్యాయి.. ఈ జాతరకు సిద్దిపేట జిల్లాతో పాటు హైదరాబాద్, సిరిసిల్ల, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, అదిలాబాద్ జిల్లాల నుంచి అలాగే మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి నాగదేవత దర్శనం కోసం భక్తులు వేలాదిగా తరలిరానున్నారు.ఈ నేపథ్యంలో కోటీ పడగల సంతాన నాగ దేవత ఆలయాన్నిసర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. పెద్ద సంఖ్యలో జాతరకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

**ప్రత్యేక పూజలు...**

నాగుల పంచమి నాగమ్మ జాతర సందర్భంగ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. తెల్లవారుజామున అమ్మవారికి బోనాల సమర్పన, పాలాభిషేకం, కుంకుమార్చన, అఖండ హారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆలయంలో కొలువై ఉన్న నాగలోక రక్షకుడు ఐన శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహిస్తారు.

**- ఆధ్యాత్మికతకు నిలయం...**

కోటి పడగల సంతాన నాగదేవత ఆలయం ఆధ్యాత్మికతకు, భక్తి భావానికి నిలయం. సుమారు 40 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ ఆలయంలో నాగ దేవత విగ్రహం ఏకశిలా రూపంలో ఉండటం ఇక్కడి ప్రత్యేకత. శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, పాలరాతి శివ లింగం, పంచముఖ ఆంజనేయస్వామి, నవగ్రహ దేవాలయాలు ఇక్కడ ప్రసిద్ధి.

**- ఆలయ చరిత్ర... 40 సంవత్సరాల క్రితం**

సిద్దిపేట పట్టణంలోని నాసర్ పురకు చెందిన కంకణాల (ఇటుక) దశరథం పట్టణ శివారులోని గాడిచర్లపల్లి గ్రామం వద్ద ఇటుక వ్యాపారం చేస్తూ ఉండేవారు. తాను పనిచేసే చోట వేప చెట్టు ఉండేది. అదే చెట్టు మొదట్లో ఒక పాము పుట్ట ఉండేది. అలసిపోయినప్పుడల్లా సేదతీరేందుకు ఆ చెట్టు కిందకు వెళ్లేవాడు దశరథం. తాను నిద్ర పోయినప్పుడు ఓ పాము వచ్చి అతని తలవద్ద పడగవిప్పి అడేది. దీనిని గమనించిన అక్కడి పనివాళ్ళు పలుమార్లు దశరథంకు ఈ విషయం చెప్పారు. ఆ తరువాత కొద్ది రోజులకు ఇటుక బట్టీల వద్ద ఆయన ఎటువైపు వెళ్లిన పాము ఆయన వెంట వచ్చేది. ఒకరోజు కలలో నాగదేవత కనిపించి ఇటుక వ్యాపారం చేస్తున్న చోట వేపచెట్టు కింద ఉన్న పుట్ట ఉన్న ప్రాంతంలో ఆలయం నిర్మించాల్సిందిగా కోరింది. ఐతే తను చాలా కాలంగా సంతానం కోసం ఎదురుచూస్తున్నానని, తనకు సంతానం కలిగితే సంతాన నాగదేవత పేరుతో ఆలయాన్ని నిర్మిస్తానని దశరథం చెప్పాడు. కొద్ది కాలంలోనే దశరథంకు కూతురు పుట్టడంతో నాగతులసి అని పేరు పెట్టుకుని ఆ వెంటనే నాగదేవత ఆదేశించినట్టుగానే కోటి పడగల సంతాన నాగదేవత పేరుతో ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించాడు.. తన వ్యాపారాన్ని వదిలిపెట్టి పూర్తిగా ఆధ్యాత్మికత వైపు మరలిపోయాడు. కొద్ది రోజుల తర్వాత ఆయనకు తీవ్ర అనారోగ్యం ఏర్పడింది. ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో ఆసుపత్రిలో చేరిన కంకణాల దశరథం బ్రతకడం కష్టం ఇంటికి తీసుకు వెళ్ళమని వైద్యులు కుటుంబ సభ్యులకు చెప్పారు. చేసేది ఏమీ లేక ఆయనను ఇంటికి తీసుకువచ్చారు .అప్పటికే ఆయన పూర్తిగా స్పృహ కోల్పోయి విషమ పరిస్థితుల్లో ఉన్నాడు .ఆ సమయంలో ఆయన కొన్ని గంటలపాటు చలనమే లేకుండా ఉండిపోయాడు. ఆ తర్వాత నిద్రలో నుంచి లేచినట్లుగా లేచి కూర్చుని తనకు ఏమైంది బంధువులందరూ ఎందుకు వచ్చారు, అని అడగడంతో అందరూ ఆశ్చర్యపోయారు. కొన్ని గంటలపాటు తాను దైవ సన్నిధిలో ఉన్నానని నాగదేవత తనకు దర్శనమిచ్చి తనను తిరిగి ఆరోగ్యాన్ని ప్రసాదించిందని చెప్పారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో ఉండడంతోపాటు ఆలయాన్ని దినదిన ప్రవర్తమానంగా అభివృద్ధి చేస్తూ వస్తున్నారు. కోటి పడగల సంతాన నాగ దేవతను దర్శించుకున్న భక్తుల కోరిన కోర్కెలు తీరడంతో నిత్యం వందల సంఖ్యలో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు వస్తున్నారు. సంతానం కోసం అమ్మవారికి ముడుపులు కట్టిన భక్తులందరికీ సంతాన భాగ్యం కలగడంతో ఈ ఆలయం కోటి పడగల సంతాన నాగదేవత ఆలయంగా ఎంతో ప్రసిద్ధి పొందింది. సిద్దిపేట పట్టణంలోని కోటి పడగల సంతాన నాగదేవత భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతూ కోరిన కోరికలు తీరుస్తూ భక్తులకు సుఖ సంతోషాలను అందిస్తోంది. ఆలయ ఆవరణ అంతా నక్షత్ర వృక్షాలతో ఉండటం వల్ల ఇక్కడికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక ఆనందం, మానసిక ప్రశాంతత చేకూరుతుంది.

# సమాచార హక్కు కాంప్లెక్స్ సైనర్లు నేడు జిల్లా పర్యటన

* **కలెక్టరేట్ ప్రజావాణి హాలులో మొదటిగా సమాచార హక్కు చట్టంపై పి ఐ ఓ లతో సమావేశం**
* **మధ్యాహ్నం నుండి సమాచార హక్కు చట్టం కేసుల వివరాలు అప్పీలు ఫిర్యాదుల వివరాలు చర్చించడం.**
* **మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ జులై28(సమయం న్యూస్) : నేడు మంగళవారం రోజు రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ మరియు రాష్ట్ర సమాచార కమిషనర్లు, తెలంగాణ సమాచార కమిషన్, హైదరాబాద్ నుండి మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పర్యటన వివరాల గురించి కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార హక్కు చట్టం కమిషనర్ల పర్యటనపై కలెక్టర్ మాట్లాడుతూ 2907 2025 మంగళవారం రోజు సమాచార హక్కు చట్టం, 2005 కింద) కలెక్టరేట్లో సమావేశం నిర్వహించడానికి మెదక్ జిల్లా పర్యటనకు డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి, ఐఎఫ్ఎస్ (రిటైర్డ్) రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్ , శ్రీ పి.వి. శ్రీనివాసరావు రాష్ట్ర సమాచార కమిషనర్,. శ్రీమతి మొహ్సినా పర్వీన్ రాష్ట్ర సమాచార కమిషనర్, శ్రీ దేశాల భూపాల్ రాష్ట్ర సమాచార కమిషనర్, శ్రీ బోరెడ్డి అయోధ్య రెడ్డి రాష్ట్ర సమాచార కమిషనర్,. శ్రీమతి వైష్ణవి మేర్ల రాష్ట్ర సమాచార కమిషనర్ ఉదయం 09.30 హైదరాబాదు నుండి రోడ్డు మార్గం ద్వారా మెదక్ జిల్లా కలెక్టరేట్ కు ఉదయం 11.00 గం. చేరుకుంటారని తెలిపారు. ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 1.00 వరకు జిల్లాలోని PIO లతో సమావేశం. RTI పై ప్రజెంటేషన్, కేస్ స్టడీస్ గురించి చర్చిస్తారు.మధ్యాహ్నం 2.30 నుండి 4.30 వరకు జిల్లాలోని సంబంధిత కమిషనర్ల పరిధిలోని పి.ఐ.ఓ.లతో (కలెక్టరేట్) వివిధ హాళ్లలో అప్పీళ్లు / ఫిర్యాదులపై విచారణలు నిర్వహించడం. జరుగుతుందన్నారు.

## సంపాదకీయం

# పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అపహాస్యం

వారం రోజులుగా పార్లమెంటులో ప్రతిష్ఠంభన కొనసాగుతూనే ఉంది. సమస్యలపై చర్చించాలన్న ఆసక్తి అధికార విపక్షాలకు లేకుండా పోయింది. సభ ప్రారంభం కాగానే గోడవ చేయడం విపక్షాల వంతు అయితే వాయిదా వేయడం స్పీకర్ విధిగా మారింది. సోమవారం ఉద్యం కూడా ఇదే తరహాలో మధ్యాహ్నానికి సభ వాయిదా పడిరది. దీనిబదులు సమస్యలు ముందుకు వేసుకుని ఏరోజు ఏది చర్చించాలన్నది నిర్ణయం తీసుకోవచ్చు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివిధ రూపాల్లో చర్చించేందుకు ఉన్న అవకాశాలను వినియోగించు కోవాలి. కానీ ప్రతిష్టంభనతో సాధించేదేమీ లేదని ఇరు పక్షాలు కూడా గుర్తించాలి. ఇప్పుడు వర్షాకాల సమావేశాలు సైతం ఒక్కటంటే ఒక్క సమస్యపై చర్చించడం లేదు. ఈనెల 21న పార్లమెంట్ సమావేశాలు మొదలయ్యాయి. నేటికీ ఒక్క సమస్యపైనా చర్చలేదు. చర్చకు సిద్ధమని అధికార పక్షం చెబుతున్నా.. విపక్షాలకు మాత్రం అవకాశం ఇవ్వడం లేదు. భారతదేశం, ప్రజాస్వామ్యం గురించి గొప్పలు చెప్పడం మనకు బాగా అలవాటయ్యింది. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన పార్లమెంట్ అధికారంలో ఉన్న ఒకరిద్దరు నేతల కనుసన్నల్లో సాగుతున్నాయి. ఎందుకిలా అన్న ఆలోచన కూడా చేయడం లేదు. ఇదేదో అధికార,విపక్షాల సమస్యగా చూస్తున్నారు. ఇక్కడ 140కోట్ల ప్రజలంతా ఆందోళనలతో ఉన్నా పట్టించుకోవం లేదు. వరదలతో దేశం మునుగుతున్నా చర్చించడం లేదు. భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మేడిపండు చందంగా మారిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. వ్యక్తిస్వామ్యం, నిరంకుశత్వం ప్రబలిపోతోంది. పార్లమెంట్, అసెంబ్లీల్లో ప్రజల సమస్యల పై చర్చ జరగడం లేదు. అధికార విపక్షాలు కలసి ఇదేదో తమ సొంత జాగీరుగా భావించి.. సమావేశాలను నడుపుకుంటున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా ఇదే తంతు సాగుతోంది. బిజెపి అధికారం చేపట్టిన తరవాత అసలు సమస్యలపై చర్చ అన్నది మరచిపోయారు. సమస్య ఏదైనా పార్లమెంటులో చర్చకు రావడం లేదు. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీల్లో ఇదే పద్ధతి సాగు తోంది. రాష్ట్రాల్లో కూడా అధికార పార్టీ నేతలు చర్చలకు అవకాశం ఇవ్వడం లేదు. ఇకపోతే చట్టసభల్లో చర్చించకుండానే చట్టాలు వస్తున్నాయి. చట్టసభల్లోచర్చించకుండా సమస్యలను దాట వేస్తున్నారు. ఎందుకిలా చేస్తున్నామన్న ఆలోచనచేయడం లేదు. రాబోయే తరాలకు ఎలాంటి సందేశం ఇవ్వబోతున్నారో చెప్పడం లేదు. అధికార, విపక్షాలు తమ రాజకీయ ఎజెండాతో పనిచేయడం వల్లనే ఇలా జరుగుతోంది. ఇలా ఒక్క సమస్యపైనా చర్చించకుండా కాలం గడిపేస్తున్నారు. దేశంలో పెరుగుతున్న ధరలు, జీఎస్టీ పెంపు, వరదలు, నిరుద్యోగం లాంటి అంశాలపై చర్చించి జవాబివ్వా లని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌ను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రతిపక్షాలు ప్రవేశ పెడుతున్న వాయిదా తీర్మానాలను సభాపతులు బుట్టదాఖలు చేస్తున్నారు. కనీసం సభావ్యవహారాల కమిటీ సమావేశాల్లో కూడా కీలక అంశాలపై చర్చకు సమయాన్ని కేటాయించేందుకు ప్రభుత్వం మనస్ఫూర్తిగా ముందుకు రావడం లేదు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైనప్పుడల్లా ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశంపై చర్చించడానికి తాము సిద్ధమని ప్రధాని మోడీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించడం ఆనవాయితీగా మారింది. తొలిరోజు ప్రధాని మోడీ కూడా సభ సజావుగా సాగాలని, ఈ సమావేశాలకు ప్రాధాన్యం ఉందని అంటున్నారు. అయితే పార్లమెంట్ సమావేశమైన తర్వాత అలాంటి సుహృద్భావ వాతావరణం మాత్రం కనపడడం లేదు. నిజంగా ఎందుకు ఇలా చేస్తున్నారో బిజెపి అగ్రనేతలు చెప్పాలి. ఎందరో కొత్త సభ్యులు పార్లమెంట్ గడప తొక్కారు. వారికి రూల్స్ కూడా తెలియకుండానే సమావేశాలు వాయిదా పడుతున్నాయి. ఈ తరహా జరుగుతున్న సమావేశాలతో ప్రజలకు ఏం సమాధానం చెబుతారో చెప్పాలి. పార్లమెంట్ సమావేశాలు జరిగినప్పుడల్లా అసలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఎక్కడుందన్న అనుమానం కలుగుతుంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమై వారం రోజులైనప్పటికీ ఒక్కరోజు కూడా పార్లమెంట్ సరిగ్గా సాగలేదు. వాయిదా తీర్మానాలతో విపక్షాలు ఆందోళన చేస్తున్నారు. స్పీకర్లు వాయిదాలు వేస్తున్నాయి. తాజాగా పార్లమెంట్ వ్యవహారాల పరిస్థితి ఇది. పార్లమెంట్‌ను నడిపించేందుకు రాజనీతిజ్ఞత అవసరం. మనం ఉన్నదే ప్రజల కోసం అన్న కోణంలో అధికార పక్షం ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండి..సమస్యలపై చర్చించడం ద్వారా ప్రజలకు సందేశం ఇవ్వాలి. ఇలా నిరంకుశంగా వెళితే ఎంతటి వారికైనా ప్రజలు శిక్ష వేయక మానరు. మళ్లీ మాదే అధికారం అన్న అహంకార ధోరణి పనికిరాదు. పదేళ్లపాటు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ అదేరీతిలో ప్రవర్తించి ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయింది. బిజెపి కూడా ఇదే ధోరణితో సాగితే ప్రజలు కూడా చాపచుట్టినట్లు చుట్టి బంగాళాఖాతంలో విసరేస్తారని గుర్తించాలి. చట్టసభల్లో ప్రజా సమస్యలను చర్చించేందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వాలి. వారు సమస్యలను ప్రస్తావిస్తే చర్చించాలి. చర్చల ద్వారా ప్రజల మనోగతాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి. అప్పుడే చట్టసభలకు విలువ ఉంటుంది. గతంలో ఎప్పుడూ చర్చలకు ప్రాధాన్యం ఉండేది. సమస్యలపై తక్షణ చర్చలు చేపట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. చట్టసభలకు గౌరవం ఇనుమడిరచేలా అధికార విపక్షాలు కలిసి పనిచేయాలి. చట్టసభలను పాలకులే ఎక్కువగా గౌరవించాలి. ప్రజల సమస్యలపై చర్చించడం అలవాటు చేసుకోవాలి. ప్రజల సమస్యలపై చర్చించిన తరవాతనే విధాన నిర్ణయాలు తీసు కోవాలి. లేకుంటే ప్రజలు ఓ కంట కనిపెడుతుంటారని గుర్తించాలి. పార్లమెంటులో మంచి సంప్రదాయం నెలకొల్పేందుకు బిజెపి నేతలు ముందుకు రాకుంటే వారికి కూడా చరిత్రగుణ పాఠం చెప్పడం ఖాయం.

# పత్తి మధ్య మునగ నాటండి.. లాభాలను రెట్టింపు చేసుకోండి

* **రైతులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య సూచనలు.**

భద్రాద్రి కొత్తగూడెం జులై 28(సమయం న్యూస్): పత్తి పంట మధ్య మునగ సాగు చేయడం ద్వారా లాభాలను రెట్టింపు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్‌పార్టీని రైతులకు సూచించారు. జిల్లాలోని రైతులకు వ్యవసాయంలో అత్యధిక లాభాలు గడించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కలెక్టర్ కొన్ని ముఖ్యమైన సూచనలు మరియు సలహాలు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్‌లో రైతులు శ్రమించి మంచి పంటలు పండించుకుంటూ వ్యవసాయాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నారు అన్నారు. అయితే ఇంకా కొన్ని అవకాశాలను రైతులు వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది అని తెలిపారు. ముఖ్యంగా మునగ సాగు గురించి గత సంవత్సరంలో మేము చేసిన అవగాహన కార్యక్రమాల వల్ల జిల్లాలో దాదాపు 100 ఎకరాల్లో మునగ సాగు జరిగింది. అలాగే, పత్తితో పాటు మునగను అంతరపంటగా వేసిన రైతుల సంఖ్య కూడా 300 ఎకరాలకు చేరుకుంది. అయినప్పటికీ ఈ పంటలో ఇంకా విస్తృతంగా అవకాశాలున్నాయి అన్నారు. ప్రస్తుతం రైతులు నాటిన పత్తి జనవరి-ఫిబ్రవరి మధ్య కాలంలో పంట తీసుకునే దశకు చేరుతుంది. ఇదే సమయాన్ని ఉపయోగించుకుని ఇప్పటి నుంచే మునగ మొక్కల తయారీకి సిద్ధం కావాలని రైతులకు కలెక్టర్ సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు విత్తనాలు, ప్లాస్టిక్ బ్యాగులు పొందవచ్చు. ఇంటి వద్దే మట్టి, ఎరువుతో కలిపి వీటిలో విత్తనాలు నాటి రెండు మూడు నెలల్లో మంచి మొక్కలు తయారు చేయవచ్చు అని అన్నారు . ఆ మొక్కలను సెప్టెంబరు నాటికి వర్షాలు తగ్గిన అనంతరం పత్తి పొలాల మధ్యలో నాటితే అది పంటగా మేలుచేస్తుంది. ఇది మనకు ఇప్పటికే టేకులపల్లి ప్రాంతంలో హైజా అనే ఆదివాసి ఆదర్శ రైతుల ద్వారా చూపబడిన సాఫల్యమైన పద్ధతి అని తెలిపారు. మునగ సాగు ద్వారా రైతులు ఆదాయం మరియు ఉపాధి రెండింటినీ సాధించవచ్చు. ఉదాహరణకు వెయ్యి చెట్లు నాటి ప్రతి చెట్టుకు కనీసం 100 కాయలు కాసినా, ఒక్కొక్క కాయకు రూ.2 రేటు వచ్చినా దాదాపుగా రూ.2 లక్షల వరకు ఆదాయం పొందవచ్చు. అంతేకాకుండా ఆకులు కూడా మార్కెట్లోకి అమ్మితే కిలోకు రూ.10 వరకు రేటు దొరుకుతుంది. మార్కెటింగ్ లో ఎలాంటి సమస్యలూ ఉండవు. ఇప్పటికే మన జిల్లాలో మునగ సాగు చేస్తున్న రైతులు మార్కెటింగ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. ఇతర ఉపాధి అవకాశాల విషయానికొస్తే, మునగ చెట్లకు ఆధారంగా తుమ్మ చెట్లు లేదా వేరే కర్రలను మునగ మొక్కలకు ఆధారంగా గుంతలు తీసి ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి హామీ పథకం ద్వారా రూ.19,000 వరకు లాభం పొందవచ్చు. ఈ విధంగా రైతులు తమ పొలంలో పనిచేసుకుంటూ ఉపాధి హామీ పథకం ద్వారా ఆదాయాన్ని కూడా సమకూర్చుకోవచ్చన్నారు. డ్రోన్ స్ప్రే వాడటం ద్వారా మందుల పిచికారీ, యూరియా స్ప్రే లాంటి పనులు సులభంగా చేయవచ్చు. యూరియా




బస్తాల కోసం పోటీ చేయాల్సిన అవసరం లేకుండా నానో యూరియా వాడితే మొక్కలకు నేరుగా అవసరమైన పోషకాలు అందుతాయి. అలాగే బోర్ వెల్ పక్కన ఒక కుంట లో ఫామ్ పాండ్ తవ్వించుకోవడం ద్వారా మంచి భూగర్భ జలాలు అభివృద్ధి పరుచుకోవటంతో పాటు భవిష్యత్ తరాలకు నీరు అందించవచ్చు. ఈ ఫామ్ పాండ్ ను కూడా ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా నిర్మించవచ్చన్నారు. వరిగడ్డి ని వాడుకుంటూ పుట్టగొడుగు సాగు చేపట్టి మంచి ఆదాయం పొందవచ్చు అన్నారు . చేపల పెంపకం కోసం ఎకరాలు ఎకరాలు తవ్వవలసిన అవసరం లేకుండా ఒకే కుంటలో తక్కువ ఖర్చుతో చేపల పెంపకం చేపట్టి పది రెట్ల ఆదాయం పొందే అవకాశాలున్నాయి. మొక్కజొన్న పండించే రైతులు నీటి సౌకర్యం ఉంటే ఆయిల్ ఫామ్ సాగు చెప్పు చేపట్టాలని దానితో అత్యధిక లాభాలు పొందటంతో పాటుగా ప్రభుత్వం అనేక రకాల సబ్సిడీలను అందిస్తుందని ఇది రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. వెదురు సాగుపై కూడా రైతులు దృష్టి పెట్టాలి అని కలెక్టర్ సూచించారు . ఒక ఎకరాలో సుమారు 160 మొక్కలు నాటి మూడు నాలుగు సంవత్సరాల్లోనే మంచి ఆదాయం పొందవచ్చు అన్నారు. మధ్యలో అంతరపంటలు వేసుకోవడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చు. దీనిలో అంతర్ పంటగా అదనంగా చెట్లు నాటితే మేతకు కూడా ఉపయుక్తంగా ఉంటాయి అన్నారు. మన జిల్లాలో దాదాపు 2.5 లక్షల మేకలు ఉన్న నేపథ్యంలో మేత అవసరాన్ని తీర్చేందుకు ఇది చక్కటి పరిష్కారం. మేక పాల ఉత్పత్తి ఆధారంగా లెక్కిస్తే ఉన్నదాంట్లో పది శాతం మేక పావు లీటర్ పాలను ఇచ్చిన కూడా ఈ రంగం నుండి సంవత్సరానికి రూ.1012 కోట్లు వరకు ఆదాయం పొందడం సాధ్యం అవుతుందన్నారు. పట్టు సెరికల్చర్ పై ఆదివాసీ రైతులు దృష్టి పెట్టాలి. ఇందులో 90% సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుంది. తక్కువ స్థలంలో ఎక్కువ ఆదాయం పొందగలిగే ఈ రంగాన్ని ప్రారంభించేందుకు ఇప్పటినుంచే ప్రణాళికలు వేయాలి అన్నారు. త్వరలోనే మేము ఈ అన్ని అవకాశాలపై ప్రత్యేకంగా శిక్షణ, అవగాహన కార్యక్రమాలు ప్రారంభించబోతున్నాము. అప్లికేషన్లు, సమాచారం, మరియు ఫోన్ నంబర్లను కూడా అందుబాటులోకి తీసుకొస్తాము కలెక్టర్ తెలిపారు. రైతులందరూ సెప్టెంబర్ నాటికి మునగ సాగు, వెదురు సాగు, చేపల పెంపకం, పుట్టగొడుగులు, సెరికల్చర్ వంటి విభిన్న వ్యవసాయ కార్యకలాపాలను పరిశీలించి, అనుసరించాలి. ఇది రైతుల ఆదాయాన్ని మెరుగుపరచడమే కాకుండా, ఉపాధిని పెంచే మార్గం కూడా అవుతుంది. మన గ్రామాల్లో అభివృద్ధి దిశగా తీసుకునే కీలక అడుగు ఇదే అవుతుంది కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి

* **మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు..**

హైదరాబాద్ జూలై 28(సమయం న్యూస్) : హైదరాబాద్, : ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న వివిధ చారిత్రక ప్రదేశాలను అభివృద్ధి పరిచి టూరిజం సెక్టార్‌ను బలోపేతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, హార్టికల్చర్, హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర పర్యాటక, ప్రొబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు, టూరిజం కార్పొరేషన్ ఎం.డి. శ్రీమతి వల్లూరి క్రాంతి, జనరల్ మేనేజర్ ఉపేందర్‌రెడ్డిలతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఖమ్మం జిల్లాలో ఏకో, టెంపుల్ టూరిజంలను అభివృద్ధిపరిచే ప్రణాళికలను సిద్ధం చేయాలని రాష్ట్ర మంత్రులు అధికారులను ఆదేశించారు. పాలేరు రిజర్వాయర్, నేలకొండపల్లి వద్ద ఉన్న బౌద్ధస్థూపం, పర్ణశాల, భద్రాచలం టెంపుల్, కిన్నెరసాని ప్రాజెక్టు, కొత్తగూడెం వద్ద హరితహోటల్, కనిగిరిహిల్స్, వైరా రిజర్వాయర్, వెలుగుమట్ల అర్బన్ పార్కు, ఖమ్మం ఖిల్లా వద్ద రోప్‌వే, ఖమ్మంలో కొత్తగా ఒక హరిత హోటల్‌లను నిర్మించేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో టూరిజం డెవలప్‌మెంట్‌కు అనువైన వాతావరణం, ప్రదేశాలు, చారిత్రక కట్టడాలు, ఆలయాలు ఉన్నాయని, వాటిని ప్రజలకు అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మంత్రులు తెలిపారు. దేశంలో ప్రసిద్ధిగాంచిన భద్రాచలం రామాలయంను మరింత అభివృద్ధిపరిచి భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలని, ఇందుకు టూరిజం డిపార్టుమెంట్, కార్పొరేషన్‌లు కృషి చేయాలని మంత్రులు తెలిపారు. అందుకు కావాల్సిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం



ద్వారా గాని, ప్రైవేట్ భాగస్వామ్యంలో గాని వెంటనే మంజూరి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి. జిల్లాలో టూరిజం డిపార్టుమెంట్ అధికారులు, జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి తగు కార్యాచరణను రూపొందించాలని సూచించారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డి వచ్చే నెలలో ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారని, టూరిజం ప్రాజెక్టులకు సంబంధించిన ప్రదేశాలను సందర్శించే అవకాశం ఉన్నందున, తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం పట్టణ సమీపంలో సుమారు 500 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అటవీ ప్రదేశంలో ఏకో టూరిజంకు సంబంధించిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఉమ్మడి జిల్లా ఖమ్మం పట్టణంలో హరిత హోటల్ నిర్మాణానికి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని, కొత్తగూడెంలో ఉన్న హరితహోటల్ ని అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు.

# ఖరీఫ్ కు పుష్కలంగా విద్యుత్: శ్రీ నవీన్ మిట్టల్

* **ఈ జులై నెలలో రికార్డు స్థాయిలో నమోదవుతున్న డిమాండ్**
* **గతేడాది తో పోల్చుకుంటే 14.05 శాతం పెరిగిన పీక్ డిమాండ్**
* **నిరంతర విద్యుత్ సరఫరా కు అప్రమత్తం గా వుండండి.**
* **వీడియో కాన్ఫరెన్స్ లో విద్యుత్ అధికారులను ఆదేశించిన ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ నవీన్ మిట్టల్**

* హైదరాబాద్ జూలై28( సమయం న్యూస్) : గతేడాదితో పోల్చుకుంటే ఈ వర్షా కాలంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతున్నదని, రానున్న రోజుల్లో మరింతగా పెరిగే అవకాశమున్నందున విద్యుత్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ



నవీన్ మిట్టల్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ అధికారులతో చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ముషారఫ్ ఫరూఖీ, ఐఏఎస్ గారితో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో శ్రీ నవీన్ మిట్టల్ ఐఏఎస్ గారు మాట్లాడుతూ, గౌరవ ముఖ్య మంత్రి మరియు గౌరవ ఉప ముఖ్య మంత్రి గార్లు విద్యుత్ శాఖ కు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, విద్యుత్ సరఫరా పై నిరంతర పర్యవేక్షణ గావిస్తున్నారని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ నగరం లో పారిశ్రామిక, వాణిజ్య రంగాలతో పాటు గృహ రంగంలో కూడా భారీ వినియోగం నమోదవుతుంది. దీనికి తోడు, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందుబాటులో ఉండటంతో లక్షలాది మోటర్లు నిరంతరం నడుస్తున్నాయి. ఫలితంగా వర్షాల సీజన్ లో కూడా భారీగా డిమాండ్ నమోదవుతున్నది. గతేడాది (2024) జులై 31న 13541 మెగావాట్లుగా నమోదయిన గరిష్ట డిమాండ్ ఈ ఏడాది జులై 16న 14.05 శాతం పెరుగుదలతో 15443 మెగావాట్లుగా నమోదయ్యిందన్నారు. పుష్కలంగా వర్షాలు పడుతుండటంతో నీటి లభ్యత బాగా పెరిగింది. వరి నాట్లు జోరందుకోవడంతో రానున్న రోజుల్లో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగే అవకాశముంది. ఈ నేపథ్యంలో సీఎండీ స్థాయి నుండి కింది స్థాయి సిబ్బంది వరకు అప్రమత్తంగా వుంటూ ఎలాంటి అవాంతరాలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా ఈ వర్షాల సీజన్ లో అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా వుంటూ, వర్షాలు కురిసేటప్పుడు తప్పనిసరిగా తమ కార్యాలయాల్లో అందుబాటులో వుంటూ సరఫరా పర్యవేక్షించాలని శ్రీ నవీన్ మిట్టల్ ఐఏఎస్ గారు అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో TGSPDCL డైరెక్టర్లు డా. నర్సింహులు, శ్రీ చక్రపాణి, శ్రీ కృష్ణా రెడ్డి, చీఫ్ ఇంజినీర్లు, సూపెరింటెండింగ్ ఇంజినీర్లు, డివిజనల్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

# వర్షాల వలన జిల్లా లో చేపట్టిన ముందస్తు చర్యలు భేష్

జిల్లా ప్రత్యేక అధికారి, ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ (ఎఫ్‌సిడిఎ) కమిషనర్ కె. శశంక

హన్మకొండ జులై 28(సమయం న్యూస్) : హన్మకొండ ఐడిఓసి సమావేశ మందిరంలో సోమవారం సాయంత్రం వరంగల్, హన్మకొండ జిల్లాల అధికారులతో భారీ వర్షాలు, వరదలు, కాలానుగుణ వ్యాధులు ప్రబలకుండా తీసుకుంటున్న ముందస్తు చర్యలు, సంసిద్ధతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హన్మకొండ కలెక్టర్ స్నేహ శబరిష్, వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిసిపి షేక్ సలిమా, రెవెన్యూ, మునిసిపల్, పోలీస్, విద్యుత్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నాం

* **రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది**

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ వెల్లడి

నిజామాబాద్, జూలై 28(సమయం న్యూస్) : ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం తూ.చ తప్పకుండా అమలు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం పరిధిలోని లబ్ధిదారులకు మంజూరైన కొత్త రేషన్ కార్డులను సోమవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, అదనపు కలెక్టర్ అంకిత్ లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, గడిచిన 13 సంవత్సరాల తరువాత ప్రజల కొత్త రేషన్ కార్డుల కలను రాష్ట్ర ప్రభుత్వం సాకారం చేసిందని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా అందించలేదని ఆక్షేపించారు. ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ, తమ ప్రభుత్వం పెద్ద ఎత్తున కార్డులు అందిస్తోందని గుర్తు చేశారు. ఇది నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. ఇంకనూ అర్హులైన వారు మిగిలి ఉంటే, దరఖాస్తులు చేసుకోవాలని, కార్డులు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు



చేస్తామని భరోసా కల్పించారు. ఒక్క నిజామాబాద్ జిల్లాలోనే 11,852 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని, మరో 84,232 మంది సభ్యుల పేర్లను కొత్తగా రేషన్ కార్డుల జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలోని నార్త్, సౌత్ మండలాల పరిధిలోని 3174 కుటుంబాలకు కొత్త కార్డులు, 16,687 మంది సభ్యుల పేర్లను కొత్తగా నమోదు చేయడం జరిగిందని వివరించారు. గత ప్రభుత్వ అసంబద్ధ పాలనా విధానాల వల్ల రూ.7.80 లక్షల కోట్ల అప్పుల భారం ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రాధాన్యతాక్రమంలో అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు 22వేల కోట్ల రూపాయల రుణ మాఫీ, 9వేల కోట్ల రైతుబంధు నిధులు ఖాతాలలో జమ, రూ. 500 లకే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాల అమలు తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అని స్పష్టం చేశారు. సన్న బియ్యం పంపిణీ బీజేపీ పాలిత రాష్ట్రాలు సహా దేశంలోనే మరెక్కడా లేదని, కేవలం తెలంగాణలో అమలవుతోందని అన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్లు మంజూరు చేశామని, ఒక్కో లబ్ధిదారుకు రూ. 5 లక్షలు అందిస్తున్నామని తెలిపారు. ఈ నిధులను తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదని, ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ కోసం ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వవద్దని సూచించారు. ఎవరైనా లబ్ధిదారుల నుండి డబ్బులు డిమాండ్ చేస్తే నేరుగా తనకు ఫిర్యాదు చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని షబ్బీర్ అలీ హెచ్చరించారు. అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, పూర్తి పారదర్శకంగా రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. అర్హులైన వారికి మాత్రమే కార్డులు మంజూరు అయ్యేలా పకడ్బందీ పరిశీలన జరుపుతున్నామని అన్నారు. ఇంకనూ దరఖాస్తుల వెరిఫికేషన్ జరుగుతోందని, అర్హత కలిగిన కుటుంబాలకు కార్డులు మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సౌత్, నార్త్ తహసీల్దార్లు బాలరాజు, విజయ్ కాంత్, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## గిరిజన విద్యార్థులకు ల్యాప్ ట్యాప్ లు పంపిణీ

* **సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ -ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా**

ఉట్నూర్ జులై 28,(సమయం న్యూస్) : ఉట్నూర్ మండలంలోని గిరిజన విద్యార్థులకు ల్యాప్ టాప్ లు పంపిణీ చేయడం జరిగిందని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా తెలిపారు. సోమవారం ప్రాజెక్టు అధికారి ఛాంబర్ లో ఉన్నత విద్య కోర్సులలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకంగా ల్యాప్ టాప్ లు అందించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యలో తమ ప్రతిభ కనబరిచి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. మండలంలోని హస్నాపూర్ గ్రామానికి చెందిన జాదవ్ గౌతమ్ కు యు.పి.ఎస్.సి. పరీక్షలకు, కడెం మండలం చిన్న బెల్లాల్ గ్రామానికి చెందిన కుడిమెత మహేష్ కు సిద్దిపేట జిల్లాలోని కొరపాకలో ఎల్. ఎల్. బి. తృతీయ సంవత్సరం చదువుల కొరకు, నార్నూర్ మండలం బీంపూర్ గ్రామానికి చెందిన జాదవ్ శ్రావణ్ కు భువనేశ్వర్ లో జె. ఈ. ఈ. మెయిన్స్ ఐ. ఐ. టి. చదువుల కొరకు, కడెం మండలం పెద్దూరు గ్రామానికి చెందిన నాగవత్ రేవంత్ కు గౌహతిలో ఐ. ఐ. టి. బి. టెక్ చదువు కొరకు, సిరికొండ మండలం ధర్మసాగర్ గ్రామానికి చెందిన జవాన్ స్వప్న కు అలహాబాద్ లోని జె. ఈ. ఈ. మెయిన్స్ పరీక్షల కొరకు, దస్తురాబాద్ మండలం ఎర్రగుట్ట గ్రామానికి చెందిన భుఖ్య అఖిల్ కు ధన్బాద్ లోని ఐ. ఐ. టి. చదువుల కొరకు, నార్నూర్ మండలం తాడిహత్నూర్ గ్రామానికి చెందిన పవర్ తేజ్పాల్ కు జె. ఈ. ఈ. పరీక్షల కొరకు వారి తల్లిదండ్రుల సమక్షంలో పై చదువుల నిమిత్తం ల్యాప్ టాప్ లను అందించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని పట్టుదలతో సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆవుల రాజిరెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

* **పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి !!**





శివంపేట్ జులై 28 (సమయం న్యూస్) : నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి ప్రత్యేక సహకారంతో శివంపేట్ మండలంలోని శభాష్‌పల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.గుండె నాగమ్మ కు 60,000 మరికంటి మల్లమ్మ కు 47,500ఈ చెక్కులను శివంపేట్ మండల చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఇదే గ్రామానికి చెందిన షేక్ జాన్ మియా భార్య ఇటీవల మరణించిన సందర్భంలో, వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు చింతల వెంకట్రామిరెడ్డి తన సొంత నిధుల నుండి 5,000 ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్సింలు, నాయకులు యాదగిరి, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శారదాంబ మాత విగ్రహం బహుకరణ!

* **సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!**

శివంపేట్ జులై 28 (సమయం న్యూస్) : శివంపేట మండల కేంద్రంలో శ్రీ భగలాముఖి శక్తిపీఠంలో మరో మందిరం నిర్మాణ పనులు పూర్తయ్యాయి. వేద పండితులు శ్రీ భగలాముఖి శక్తిపీఠం ఉపాసకులు శాస్తుల వెంకటేశ్వర శర్మ సొంత నిధులతో దాదాపు 30 లక్షల రూపాయలతో శారదంబ మాత ఆలయ నిర్మాణ పనులు చేపట్టారు. శృంగేరి జగద్గురు ఆశీస్సులతో జగదాంబ ఆలయ నిర్మాణానికి పూనుకోగా పనులు చివరి దశకు చేరుకున్నాయి త్వరలోనే విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయంలో ప్రతిష్ఠించేందుకుగాను శారదాంబ మాత పంచలోవ విగ్రహాన్ని సమకూర్చేందుకు శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ముందుకు వచ్చారు. దాదాపు 5. లక్షల రూపాయల సొంత నిధులతో ఈ విగ్రహాన్ని నిర్మించడానికి శ్రీ భగలాముఖి శక్తిపీఠం కు తీసుకువచ్చారు శృంగేరి జగద్గురు ముహూర్తం నిర్ణయించి శారదాంబ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించేందుకు గాను ఏర్పాటు చేస్తున్నట్లు వేద పండితులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ, మరియుబగలాముఖి అమ్మవారి శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు, శారదాంబ మాత విగ్రహ దాత తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా తెలిపారు.

## పాఠశాలలో ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా
# విద్యార్థుల హాజరు శాతం పై కార్యాచరణ సిద్ధం చేయండి

ఆదిలాబాద్ జులై 28 (సమయం న్యూస్): జిల్లా కలెక్టర్ రాజర్షి షా సోమవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో DEO, DPOSS శాఖల సెక్టోరల్ అధికారులు, అన్ని మండల విద్యా అధికారులు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు, MIS కోఆర్డినేటర్లు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, అలాగే 20 కంటే ఎక్కువ విద్యార్థులు నమోదు కాలేని పాఠశాలల హెచ్ఎంలు పాల్గొన్నారు. జూలై 24 నుండి 28, 2025 వరకు DSE FRS హాజరు నివేదికలు మండల, కాంప్లెక్స్, పాఠశాల వారీగా సమీక్షించారు. ఇంకా DSEFRSలో నమోదు కాలేని విద్యార్థుల వివరాలు పరిశీలించారు. FRS హాజరు శాతం పెంపుపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. విద్యార్థుల హాజరు మెరుగుపర్చడంలో ప్రతి స్థాయిలో సమన్వయం అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా KGBV, పాఠశాలల్లో హాజరు శాతం తక్కువుగా ఉన్న సందర్భంగా విద్యార్థులు బోనాలు పండుగ, అనారోగ్య సమస్యలు, తదితర వివిధ కారణాలతో పాఠశాలకు హాజరుకావడం లేదని కలెక్టర్ కు వివరించారు. వివిధ కారణాలతో విద్యార్థులు పాఠశాలకు హాజరు కాకపోవడంతో, హాజరు శాతం మరీ తక్కువగా ఉన్న వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించి హాజరుశాతాన్ని



పెంచాలని, అడ్మిషన్లు పెరగాలని ఆదేశించారు. అలాగే పెండింగ్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆన్నారు. ఓపెన్ స్కూల్ కు సంబంధించి లక్ష్యాలను ఆగస్టు 20 వరకు పూర్తి చేయాలి. Ssc, ఇంటర్ లో అడ్మిషన్లు ఎక్కువగా చేయాలు ప్రతిగ్రామాల్లో టామ్ టామ్, చేయాలనీ, సర్వే లు జరిపి అందరికీ అవగాహన కల్పించి జిల్లా టార్గెట్ ను సాధించాలని ఆన్నారు. ఈ సమావేశం లో ట్రైనీ కలెక్టర్ సలోని, విద్యాశాఖ ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు, కాంప్లెక్స్ HM లు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలి

* **హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
* **హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఇతర విభాగాల అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం**



హనుమకొండ జూలై28 (సమయం న్యూస్).: పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కమ్యూనిటీ హాల్స్, గ్రామపంచాయతీ భవనాలు, మహిళా కమ్యూనిటీ హాల్స్, అంగన్వాడి భవనాలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి, నూతన పనులపై ఆ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆయా మండలాల్లో కమ్యూనిటీ హాల్స్, గ్రామ పంచాయతీ భవనాలు, మహిళా కమ్యూ నిటీ హాల్స్, అంగన్వాడి భవనాలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి గురించి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఈఈ ఆత్మారాం, డీఈలు, ఏఈలు కలెక్టర్ కు వివరించారు. అభివృద్ధి పనుల స్థాయిలను, పనుల పర్యవేక్షణ, ఎప్పటి వరకు పూర్తి చేస్తారు, అభివృద్ధి పనుల విస్తీర్ణం, ఎంత శాతం పనులు పూర్తయ్యాయనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులలో మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. కొత్తగా చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో మిగిలిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి అన్నారు. ఈ సమావేశంలో డీఈలు శ్రీనివాసరావు, జయ శంకర్, శిరీష, యుగంధర్, ఏఈలు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత చర్యలు ముమ్మరం

* **కమీషనర్ ఆర్ వి కర్ణన్.**

హైదరాబాద్ జూలై 28: రోడ్డు సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా నగర ప్రజలకు ఇబ్బందులను తొలగించుటకు ప్రమాదాలు కట్టడి కోసం క్యాచ్ పిట్స్,పాట్ హోల్స్ మీడియం మరమ్మత్తులు ముమ్మరంగా నగర వ్యాప్తంగా చేపట్టుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు మొత్తం 5438 పాట్ హోల్స్ అటెండ్ గాక అందులో 5157 నిన్నటి వరకు పాట్ హోల్స్ మరమ్మతులు చేశారు ఈ రోజు281పాట్ హోల్స్ పూర్తిచేశారు. 256 క్యాచ్ పిట్స్ అటెండ్ అయ్యారు 69 క్యాచ్ పెట్స్ కవర్ రీప్లేస్మెంట్




చేయగా, 3 మీడియం మరమ్మత్తులు చేపట్టారు. కమీషనర్ ఆదేశాల మేరకు పాట్ హోల్స్, క్యాచ్ పిట్స్ మరమ్మత్తులు చేస్తున్నట్లు మెయింటెనెన్స్ సి ఈ రత్నాకర్ తెలిపారు.

# సోమిడి పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



కాజీపేట జులై 28(సమయం న్యూస్) : హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరిష్ ఈరోజు సోమిడి పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈరోజు ఎంత మందిని పరీక్షించారు, ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేసిన వివరాలను అలాగే ఈ ఔషధీ పోర్టల్ లో నమోదు చేసిన మందుల వివరాలను, సెంట్రల్ మెడికల్ స్టోర్ నుంచి అందుకున్న మందుల వివరాలను, ఇష్యూ చేసిన వివరాలను అలాగే స్టోర్ లో ఉన్న మందులను పరిశీలించారు. టీబీ ముక్త్ అభియాన్ లో ఎంత మందిని పరీక్షించారు, ఏ ఏ హై రిస్క్ గ్రూపుల వారిని పరీక్షించారు, వారి వివరాల నమోదు,phc లో నమోదు చేసి న గర్భిణీ ల వివరాలు, వారికి ఇచ్చినటువంటి ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రల వివరాలు, తీవ్ర రక్తహీనతతో ఉన్నవారికి ఐరన్ సూక్రోస్ ఇంజక్షన్ ఇచ్చిన వివరాలు,NCD లో బిపీ,షుగర్ నిర్ధారణ మరియు మందుల పంపిణీ,పేషంట్ బుక్లెట్ లో నమోదు చేస్తున్న ఫాలో అప్ వివరాలను పరిశీలించారు.టీబీ హై రిస్క్ గ్రూపుల వారికి స్క్రీనింగ్ ఎక్కువ సంఖ్యలో నిర్వహించాలన్నారు. ఏఎన్ఎం మరియు ఆశలు క్షేత్రస్థాయిలో వారు చేసేటువంటి కార్యక్రమాలు,ఆన్లైన్లో నమోదు చేస్తున్న వివరాలు,అలాగే రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. నమోదైనటువంటి గర్భిణీ స్త్రీలకు ఏ సేవలు అందిస్తున్నారు, అలాగే ప్రసవానంతర సేవలను ఏ విధంగా అందిస్తున్నారు, వాటికి సంబంధించిన వివరాలను ఎలా నమోదు చేస్తున్నారో తెలుసుకున్నారు. సమయపాలన,రికార్డుల నిర్వహణ, ఆన్లైన్ నమోదులో లోపాలపై సంబంధిత సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.Dmho డాక్టర్ A.అప్పయ్య, డాక్టర్ అనిత,డెమో వి అశోక్ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## మేయర్ జన్మదినం సందర్భంగా బల్దియా ఆవరణలో వన మహోత్సవ కార్యక్రమం

* **కార్యక్రమం లో పాల్గొన్న బల్దియా కమిషనర్..**

వరంగల్ జూలై28(సమయం న్యూస్) : గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి జన్మదినాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణ లోని కాకతీయ మ్యూజికల్ గార్డెన్ సమీపం లో బల్దియా హార్టికల్చర్ ఆధ్వర్యం లో సోమవారం ఏర్పాటు చేసిన వన మహోత్సవం కార్యక్రమం లో భాగం గా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేపు పటాన్చెరులో నూతన రేషన్ కార్డుల పంపిణీ

* **జిల్లా అధికారులు, రేషన్ డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే**
* **అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు**
* **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



పటాన్ చెరు,జులై 28,సమయం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని పటాన్ చెరు నియోజకవర్గంలో ఈనెల 29వ తేదీన పటాన్ చెరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్నామని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం పటాన్ చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ అంశంపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి స్వరూప, ఆయా మండలాల తహసిల్దారులు, రేషన్ డీలర్ల ప్రతినిధులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని గుమ్మడిదల, జిన్నారం, అమీన్పూర్, పటాన్ చెరు, రామచంద్రపురం రెవెన్యూ మండలాల పరిధిలో నూతన రేషన్ కార్డుల కోసం 9414 దరఖాస్తులు రాగా, అర్హులైన 2096 దరఖాస్తులు ఆమోదించినట్లు తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గం వ్యాప్తంగా 74,214 రేషన్ కార్డులు వినియోగంలో ఉన్నాయని తెలిపారు. నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని.. అర్హులైన ప్రతి ఒక్కరూ మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నూతన రేషన్ కార్డులు మంజూరైన ప్రతి లబ్ధిదారుడు సమావేశానికి హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజా, ఆయా మండలాల తహసిల్దార్లు, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజు, తదితరులు పాల్గొన్నారు.



## కొప్పూరు కొత్తపల్లి బ్రిడ్జిని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

హనుమకొండ జూలై28(సమయం న్యూస్).: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూరు నుండి కొత్తపల్లి రోడ్డు వరకు రూ. 329 లక్షల వ్యయంతో నిర్మించిన బ్రిడ్జిని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, పంచాయతీరాజ్ అధికారులతో పాటు స్థానిక నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి శిలాఫలకాన్ని ఆవిష్కరించి బ్రిడ్జిని ప్రారంభించారు. అదేవిధంగా కొత్తకొండలోని శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం వద్ద త్రిశూలం చౌరస్తా కు మంత్రి పొన్నం ప్రభాకర్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. అనంతరం ఆలయంలో శ్రీ వీరభద్ర స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ప్రజావాణి లో 146 ధరఖాస్తులు

* **సీజనల్ వ్యాధులపై ప్రజలకి అవగాహన కల్పించాలి.....**
* **ప్రజావాణి అర్జీలు వేగవంతంగా పరిష్కరించాలి..**
* **జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



సూర్యాపేట.జులై28(సమయం న్యూస్) :సీజనల్ వ్యాధులపై ప్రజలకి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రజలనుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో గ్రామాలలో, వార్డులలో ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులు చేయాలని అన్నారు. ప్రజావాణి అర్జీలకి అధిక ప్రాధాన్యతనివ్వాలని ప్రతి అర్జీకి సంబంధించిఖచ్చితమైనసమాధానంతో కూడిన కాపీని అర్జీదారునికి పంపాలని తెలిపారు. అలా చేయకపోతే ప్రజలు ఒకే సమస్యకి మరల ధరఖాస్తు చేయటం జరుగుతుందని తెలిపారు. ప్రజావాణి లో భూ సమస్యలకి సంబంధించి 107 ధరఖాస్తులు, పంచాయతీ రాజ్ శాఖకి 11దరఖాస్తులు,మున్సిపల్ కమిషనర్లకి 9 ధరఖాస్తులు,ఇతర శాఖలకి సంబంధించి 19 దరఖాస్తులు వచ్చాయని ప్రజావాణి లో మొత్తం 146 ధరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించుటకి సంబంధిత అధికారులకి పంపించటం జరిగిందని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు,డి ఎఫ్ ఓ సతీష్ కుమార్, డి ఈ ఓ అశోక్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డి సి ఓ పద్మ, డి ఎస్ ఓ మోహన్ బాబు,సంక్షేమ అధికారులు దయానంద రాణి, శ్రీనివాస నాయక్, శంకర్,జగదీశ్వర రెడ్డి, కలెక్టరేట్ ఏ ఓ సుదర్శన్ రెడ్డి, సుపారీటిడెంట్లు సాయి గౌడ్,సంతోష్ కిరణ్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ముళ్ళపొదల మధ్య క్రీడా ప్రాంగణం.. పట్టించుకోని గ్రామ పాలన అధికారులు

పటాన్ చెరు(జిన్నారం), జులై 28, సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని అందూరు గ్రామంలో గత ప్రభుత్వంలో నిర్మించిన తెలంగాణ క్రీడా ప్రాంగణం ఉపయోగంలో లేక ముళ్ల పొదలతో నిండి పోయింది. గ్రామ పాలనాధికారులు సమస్యను పట్టించుకోవడం లేదు.అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిరుపయోగంగా వదిలి వేయడంతో తెలంగాణ క్రీడా ప్రాంగణం పూర్తిగా అద్వాన స్థితికి మారింది. గత ప్రభుత్వ హయాంలో లక్షల రూపాయలు ఖర్చు చేసి ఏర్పాటుచేసిన క్రీడా ప్రాంగణాన్ని, అందుబాటులోకి తీసుకురావాలని గ్రామ యువకులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామాలలో యువకులు, పిల్లలు శారీరక దారుఢ్యం కోసం క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తే, వాటిని పట్టించుకునే నాధుడే కరువయ్యారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేసి యువకులకు, పిల్లలకు ఉపయోగకరంగా తీర్చిదిద్దాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.





## బి.యన్ రెడ్డి నగర్‌లోని టీచర్స్ కాలనీలో వైబ్ ఫ్యాషన్స్ బట్టల షాపు ఘనంగా ప్రారంభం

జూలై 28(సమయం న్యూస్) : హైదరాబాద్‌లోని బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీలో వైబ్ ఫ్యాషన్స్ అనే నూతన బట్టల షాపు ఘనంగా ప్రారంభించబడింది. ఈ కార్యక్రమంలో బి.యన్ రెడ్డి నగర్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ శ్రీ మొద్దు లచ్చి రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని, షాపును ప్రారంభించారు, ఇది స్థానిక సమాజానికి ఒక కొత్త మైలురాయిగా నిలిచింది. ఈ వేడుకలో షాపు యజమాని శ్రీ వినోద్ రెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షులు శ్రీ విష్ణువర్ధన్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు శ్రీ సురేష్ కుమార్ మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. వారి సమక్షంలో ఈ కార్యక్రమం స్థానిక వ్యాపారవృద్ధి మరియు సమాజ సమైక్యతకు నిదర్శనంగా నిలిచింది.

# నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు




పటాన్ చెరు, జులై 28, సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను సోమవారం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభోత్సవాలు చేశారు. పటాన్ చెరు డివిజన్ లోని మహాదేవుని ఆలయంలో నూతనంగా నిర్వహించిన ఘంటసాల గదిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ రెడ్డి, ప్రతాప్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని ఎస్సీ కాలనీలో 1.30 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన ఎస్సీ కమిటీ హాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్సీ అంజిరెడ్డి, స్థానిక కార్పొరేటర్ పుష్ప నాగేష్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**వరంగల్ ట్రాఫిక్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన మున్నూరు కాపు ముద్దుబిడ్డ శ్రీమతి శ్రీ కోడూరి సుజాత పటేల్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు పటేల్స్ జిల్లా అధ్యక్షులు ముష్కమల్ల అరుణా సుధాకర్ పటేల్ పల్లం పద్మారావు పటేల్ కార్పొరేటర్ మేడిది రజిత బండి చక్రపాణి పటేల్ మరియు నాగపూర్ సంజయ్ బాబు వెల్ది శివమూర్తి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు**

*- వరంగల్, సమయం న్యూస్:*



# సీఎం వద్దే విద్యాశాఖ ఉన్నా అలాంటి ఘటనలు జరగడమేంటి?

**: ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్**

హైదరాబాద్: ప్రతివారం ఏదో ఒక ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ జరిగి విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని.. విద్యాశాఖ సీఎం వద్దే ఉన్నా ఇలాంటి ఘటనలు జరగడమేంటని భాజపా నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ప్రశ్నించారు. ఫుడ్ పాయిజనింగ్ ఘటనలపై వస్తున్న వార్తలు కొన్నే ఉన్నాయని, బయటకు రాని సంఘటనలు చాలా ఉన్నాయని అన్నారు. రాష్ట్ర భాజపా కార్యాలయంలో మీడియాతో ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పించారు. "గత ప్రభుత్వం బెల్ట్ షాపులు లేకుండా చేస్తామని చెప్పింది. ఇప్పుడున్న ప్రభుత్వం కూడా అదే చెప్పింది కానీ.. ఎక్కడా



మూసివేసిన దాఖలాలు లేవు. మద్యం అమ్మకాల ద్వారానే ఆదాయం సమకూర్చుకోవాలనే విధంగా గత ప్రభుత్వం వ్యవహరించింది.. ఈ ప్రభుత్వం దాన్నే కొనసాగిస్తోంది. గతం కంటే మూడు రెట్లు పెంచింది. మద్యం మత్తులో ప్రజలను ఉంచి 6 గ్యారంటీలను మర్చిపోయేలా చేయాలని చూస్తోంది. ఏ శాఖలో చూసినా అవినీతి విపరీతంగా పెరిగిపోయింది. కురుస్తున్న వర్షాలకు జీహెచ్ఎంసీ పరిధిలో మోకాలు లోతు నీళ్లు నిలుస్తున్నాయి. పరిస్థితి మారట్లేదు. ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకొంటున్నారు.. కానీ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేసే నాయకుడే లేరు. పరిపాలన చేతకాకుంటే దిగిపోండి"అని ప్రభాకర్ అన్నారు.

## తెలంగాణ కేబినెట్ తీసుకున్న నిర్ణయాలు..

సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ రాష్ట్ర కేబినెట్ సమావేశం ముగిసింది. స్థానిక సంస్థలు అలాగే, విద్య, ఉద్యోగాల కల్పనలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర శాసనసభ ఆమోదించిన రెండు బిల్లులకు వెంటనే చట్ట బద్ధత కల్పించాలని రాష్ట్ర మంత్రిమండలి రాష్ట్రపతిని విజ్ఞప్తి చేసింది. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో పాటు బీసీ సంఘాల ప్రతినిధులు ఆగస్టు 5, 6, 7 తేదీల్లో ఢిల్లీ వెళ్లాలని నిర్ణయించారు. నేడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై సుదీర్ఘంగా చర్చించింది. స్థానిక సంస్థలతో పాటు విద్య,



ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ గత మార్చి నెలలో శాసనసభలో ఆమోదించిన రెండు బిల్లులు గవర్నర్ గారి ద్వారా రాష్ట్రపతికి పంపించారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టు విధించిన గడువు సమీపిస్తుండగా, ప్రస్తుతం బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న ఈ నేపథ్యంలో... ఆగస్టు 5, 6, 7 తేదీల్లో నేరుగా కలిసి విజ్ఞప్తి చేయడానికి వీలుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అపాయింట్‌మెంట్ కోరాలని కేబినెట్ నిర్ణయించింది.

## ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జైపాల్‌రెడ్డి ఎనలేని కృషి చేశారు

**: మంత్రి కోమటిరెడ్డి**

హైదరాబాద్: నెక్లెస్ రోడ్డులోని కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి స్మారకం వద్ద ఆయన వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, పలువురు నేతలు నివాళి అర్పించారు. ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జైపాల్‌రెడ్డి ఎనలేని కృషి చేశారని చెప్పారు. కేంద్రం ఆయనకు భారతరత్న ఇవ్వాలన్నారు. హైదరాబాద్‌కు మెట్రో జైపాల్‌రెడ్డి కృషివల్లే వచ్చిందని చెప్పారు. దేశం మొత్తం మీద




నిజాయతీగా పనిచేసిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన్ను తెలంగాణ మరువదని చెప్పారు.

## బీసీ నాయకులకు మంత్రి పొన్నం కీలక పిలుపు

బీజేపీలోని బీసీ నేతలకు మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక పిలుపునిచ్చారు. సోమవారం కేబినెట్ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ సహా రాష్ట్రంలోని అన్ని పార్టీల్లో ఉన్న బీసీ నాయకులు అందరూ బీసీ రిజర్వేషన్ల కోసం సహకరించాలని కోరారు. ఇదే అంశంపై ఆగష్టు 5, 6, 7వ తేదీల్లో ఢిల్లీలో నిరసన తెలపాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నాం.. తమతో కలిసి రావాలని



పిలుపునిచ్చారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా రాష్ట్రంలో కులగణన చేశామని అన్నారు. ఎన్నికలు ఆలస్యం అయితే.. స్థానిక సంస్థల నిధులకు చాలా ఇబ్బంది అవుతుందని చెప్పారు. కాగా, ఢిల్లీ పర్యటనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ, కేంద్రమంత్రులను కలవనున్నారు. అంతేగాకుండా.. బీసీ రిజర్వేషన్ల విషయంలో ఇండియా కూటమి మద్దతు కూడా కోరనున్నారు.

## డిప్యూటీ సూపరిండెంట్‌పై కేసు నమోదు

నిమ్స్ డిప్యూటీ సూపరిండెంట్ లక్ష్మీ భాస్కర్ పై కేసు నమోదు అయింది. రాజమండ్రికి చెందిన మరో వైద్యుడిని స్థలం వివాదంలో మోసం లక్ష్మీ భాస్కర్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. స్థలం పేరుతో రూ.50 లక్షలు కాజేసినట్లు నిర్ధారించారు. అయితే దీనిపై గత ఏప్రిల్‌లో బంజారాహిల్స్ పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాలతో సోమవారం బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. లక్ష్మీ భాస్కర్‌పై గతంలోనూ ఇదే తరహా ఆరోపణలు వచ్చాయి. తనకు గత ప్రభుత్వ రాజకీయ నేతల పలుకుబడి ఉందని.. వారి అండతోనే తమను మోసం చేశారని బాధితులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. లక్ష్మీ భాస్కర్‌తో పాటు ఆమెకు సహకరించిన మరికొందరిపైనా బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు.






## తెలంగాణ వాహనదారులకు అలర్ట్.. వాటి సర్వీస్ ఛార్జీలు పెంపు

తెలంగాణలో పలురకాల రవాణా సర్వీసు ఛార్జీలను పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రవాణాశాఖ అధికారులు ఇందుకు సంబంధించిన వివరాలను అధికారిక వెబ్ సైట్ లో ఉంచారు. ఫైనాన్స్ పై వెహికల్స్ తీసుకున్న వారికి హైపొథెకేషన్ ఫీజును రూ.2,135 నుంచి ఏకంగా రూ.3,135కు పెంచేశారు. లెర్నర్స్ లైసెన్సు, డ్రైవింగ్ టెస్ట్ ఫీజుల ఛార్జీలు రూ.335 నుంచి రూ.440కి పెంచారు. టూవీలర్, కారు లెర్నర్స్ లైసెన్స్ ఫీజు రూ.450 నుంచి రూ.585కు పెంచారు. గతంలో డ్రైవింగ్ టెస్టుకు రూ.1035 వసూలు చేస్తే.. ప్రస్తుతం దానిని రూ.1135కు పెంచారు. వెహికల్ యాజమాన్య బదిలీ ఫీజు రూ.935 నుంచి రూ.1805కు పెంచేశారు. ఆటో రిక్షా డ్రైవింగ్ టెస్ట్ ఫీజును రూ.800 నుంచి రూ.900గా ఫిక్స్ చేశారు. వాహనాల ఆర్సీల కాలపరిమితి, నేషనల్ పర్మిట్ల ఫీజుల్ని కూడా పెంచడంతో.. వాహనదారులకు షాక్ తగిలినట్లయింది.

## తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరుగొద్దు..

# ఏజీ సుదర్శన్ రెడ్డికి మంత్రి దామోదర విజ్ఞప్తి

ఏజీ సుదర్శన్ రెడ్డితో మంత్రి దామోదర్ రాజనర్సింహా సమావేశం ముగిసింది. తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాలు కాపాడేలా కోర్టులో వాదనలు వినిపించాలని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డికి ఈ సందర్భంగా మంత్రి విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టులో వాదనల కోసం, అవసరమైతే సీనియర్ న్యాయవాదుల సహకారం తీసుకోవాలని సూచించారు. తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాలు కాపాడేలా, స్థానికులకే



మెడికల్ సీట్లు దక్కేలా గతేడాది ప్రభుత్వం జీవో 33 తీసుకొచ్చిన విషయం తెలిసిందే. మరోవైపు తెలంగాణ స్థానిక కోటాలో తమకు కూడా సీట్లు ఇవ్వాలని ఇతర రాష్ట్రాల్లో చదివిన విద్యార్థులు ఇప్పటికే కోర్టును ఆశ్రయించారు. కోర్టులో కొనసాగుతున్న వాదనలు, ఈ నెల 5న సుప్రీంకోర్టులో విచారణ జరగనున్నది. ఈ నేపథ్యంలోనే ఏజీని కలిసి, స్థానిక విద్యార్థుల ప్రయోజనాలు కాపాడాలని మంత్రి కోరారు.

## ఎంబీబీఎస్ స్థానికతపై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు

ఎంబీబీఎస్ సీట్ల స్థానికతపై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ కౌన్సిలింగ్ దరఖాస్తుదారులను స్థానికులుగా పరిగణించాలని హైకోర్టు ఆదేశించింది. తుది తీర్పు వచ్చే వరకు రిజిస్ట్రేషన్ లో చేర్చాలని ఉత్తర్వులు ఇచ్చింది. గత ఏడాది ఇచ్చిన హైకోర్టు ఆర్డర్స్ ఫాలో కావాలని ఆదేశించింది. శాశ్వత నివాసంతోనూ స్థానికత మంజూరు చేయాలని అభిప్రాయపడింది. ఈ తీర్పుతో సుమారు 100 మంది అభ్యర్థులకు తాత్కాలిక ఊరట లభించినట్లయింది. కాగా జులై 15న విడుదలైన ప్రాస్పెక్టస్, నోటిఫికేషన్ పై అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. నోటిఫికేషన్ లోని రూల్ 3 లో ఏళ్ల




చదువు/నివాస నింబంధనపై అభ్యతరాలు వ్యక్తం చేస్తూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం తీర్పు వెలువరించింది.

## ఢిల్లీకి వస్తాం.. స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు గగనమే : మాజీ మంత్రి కీలక వ్యాఖ్యలు

ఢిల్లీలో సీఎం నానా హంగామా చేశారు.. ఈ రోజు కేబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై ఏం తేలుస్తారు? అని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. ఇవాళ తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కూడా కులగణనకు ఒప్పుకుందని, దీంతో చట్టసభల్లో కూడా బీసీలకు రిజర్వేషన్లు వస్తాయనే వాతావరణం ఏర్పడిందని అన్నారు. అయితే, చట్టసభల్లో రిజర్వేషన్లు దేవుడెరుగు ఇపుడు రాష్ట్రంలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావడం గగనమవుతోందని తెలిపారు. గవర్నర్ దగ్గర ఆర్డినెన్స్‌కు మోక్షం లభించలేదు.. ఢిల్లీలో రాష్ట్రపతి దగ్గర బుక్ బిల్లులు ఏమయ్యాయో తెలియదన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్, బీజేపీలది వగల ప్రేమే అని తేలిపోయిందని విమర్శించారు. బీసీ ఓట్ల కోసమే ఆ రెండు పార్టీలు డ్రామా




ఆడుతున్నాయని విమర్శించారు. తొమ్మిదో షెడ్యూల్లో పెడితే తప్ప బీసీలకు రిజర్వేషన్లు పెరగవని స్పష్టం చేశారు. బీజేపీ ముస్లిం రిజర్వేషన్లను సాకుగా చూపి బీసీ రిజర్వేషన్ల పెంపును అడ్డుకుంటోందని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వడం లేదా? అని ప్రశ్నించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లలో ముస్లింలు లేరా? అని నిలదీశారు. కాంగ్రెస్ బీసీ నాయకులు 42 శాతం రిజర్వేషన్ల పెంపు కోసం గట్టిగా కృషిచేయాలని అన్నారు. బీసీలకు ఏదీ చేయాలన్నా బీఆర్ఎస్‌కే సాధ్యం అని చెప్పారు. సీఎం, మంత్రులు బీసీ బిల్లులు ఆమోదించుకోవడానికి ఢిల్లీ వెళ్లి పాస్ అయ్యాకే హైదరాబాద్ తిరిగి రావాలన్నారు. ఆర్డినెన్స్ గవర్నర్ దగ్గరకు పంపగానే కాంగ్రెస్ నేతలు సంబరాలు చేసుకున్నారని, ఇప్పుడు ఏం సమాధానం చెబుతారు? అని ప్రశ్నించారు. బీసీలకు విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ల పెంపు కోసం ఎందుకు ఆర్డినెన్స్ తేలేదు? ఢిల్లీకి అఖిలపక్షం తీసుకెళితే మేము వస్తాం.. కానీ ఆ పని చేయడం లేదు.. అని అన్నారు.




## హైడ్రాకు రూ. 25 కోట్లు కేటాయించిన సర్కార్

హైడ్రాకు తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తూ నేడు ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీకి 202526 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 25 కోట్లు కేటాయించింది. ఈ నిధులు హైదరాబాద్ మహానగర ప్రాంతంలో అక్రమ నిర్మాణాలను తొలగించడం, చెరువులు, కుంటలు, నీటి వనరుల పరిరక్షణ, వరదల నిర్వహణ, నగర విపత్తు నిర్వహణ కార్యకలాపాల కోసం ఉపయోగించనున్నారు. ఈమేరకు హైడ్రా కమిషనర్ కు GHMC కమిషనర్ ఇలంబర్తి పేరిట ఉత్తర్వులు విడుదల అయ్యాయి.

## నలుగురు అదనపు జడ్జిల నియామకానికి కేంద్రం ఆమోదం

తెలంగాణ హైకోర్టులో నలుగురు కొత్త అదనపు జడ్జి ల నియామకానికి కేంద్రం ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు కోలీజియం సిఫారసులను సోమవారం కేంద్రం ఆమోదించింది. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులుగా గాడి ప్రవీణ్‌కుమార్, చలపతిరావు, వాకిటి రామకృష్ణారెడ్డి, గౌస్ మీరా మొహుద్దీన్ ప్రమాణం చేయనున్నారు. రాష్ట్ర హైకోర్టులో 42 మంది జడ్జిలు ఉండాలి. ప్రస్తుతం 26 మంది ఉన్నారు. కొత్తగా నలుగురిని నియామకంతో ఈ సంఖ్య 30కి చేరనుంది. అలాగే ఏపీ సహా మరో నాలుగు రాష్ట్రాల హైకోర్టులకూ న్యాయమూర్తుల నియామకానికి కూడా కేంద్రం ఆమోదం తెలిపింది.

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక



### బెన్‌స్టోక్స్‌ను ఆ SG అడగడు..
## ఈ SG ప్రశ్నిస్తాడు: భారత క్రికెట్ దిగ్గజం ఫైర్



మాంచెస్టర్ టెస్టు చివరి రోజున ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ వ్యవహరించిన తీరుపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. టెస్టు క్రికెట్ చరిత్రలో ఈ మ్యాచ్ నిలిచిపోతుందని.. టీమ్‌ఇండియా పోరాటం అద్భుతమని కొనియాడాడు. తొలి టెస్టు తర్వాత స్టోక్స్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వారికే తిరిగి తగిలాయని సన్నీ గుర్తు చేశాడు. 600+కిపైగా పరుగుల లక్ష్యం ఇచ్చినా ఛేదించి గెలుస్తామన్న ఇంగ్లాండ్... ఇప్పుడు మాత్రం భారత్‌ను అడ్డుకోలేకపోయిందని విమర్శించాడు. ముందస్తు 'డ్రా' ఎత్తులు వేసిన బెన్‌స్టోక్స్‌కు గిల్ కొన్ని ప్రశ్నలు సంధించి ఉంటే బాగుండేదని.. ప్రత్యర్థి పట్ల కాస్త కటువుగా ఉండాలని భారత సారథికి సూచించాడు. ''నాకు చాలా సంతృప్తి ఇచ్చిన మ్యాచ్. భారత జట్టు ఆడిన తీరుపై గర్వపడుతున్నా. కేవలం నాలుగు వికెట్లను మాత్రమే ప్రత్యర్థికి ఇచ్చారు. మంచి పిచ్, ఫ్లాట్ పిచ్ ఏదైనా సరే తీవ్ర ఒత్తిడిలో ప్లేయర్ల ఆట ఆకట్టుకుంది. ఇక్కడ నేను చాలా ప్రశ్నలు అడగాలని అనుకుంటున్నా. అదీ ఇంగ్లాండ్ జట్టును. బర్మింగ్ హామ్‌లో భారత జట్టు ఇంగ్లాండ్‌కు 600+ టార్గెట్‌ను నిర్దేశించింది. అప్పుడు టీమ్‌ఇండియా భయపడిందని ఇంగ్లాండ్ నుంచి వ్యాఖ్యలు వినిపించాయి. అంతకుముందు లీడ్స్‌లో 370+ లక్ష్యాన్ని కొట్టిన ఊపులో ఎంతైనా కొడతామని ప్రగల్భాలు పలికిన ఇంగ్లాండ్.. రెండో టెస్టులో మాత్రం 336 పరుగుల తేడాతో ఓడింది. మరి ఆ ధైర్యం ఏమైంది?'' అని గావస్కర్ వ్యాఖ్యానించాడు.

# చదరంగంలో యువ తరంగం
## ఫిడే ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌గా దివ్య దేశ్‌ముఖ్



ఫిడే ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌గా దివ్య దేశ్‌ముఖ్ (19) నిలిచారు. ఆమె తన ప్రత్యర్థి కోనేరు హంపీ పై విజయం సాధించారు. ఫైనల్స్‌లో వీరిద్దరి మధ్య జరిగిన తొలి ర్యాపిడ్ టై బ్రేకర్ డ్రాగా ముగియగా.. రెండో గేమ్‌లో మొత్తం 75 ఎత్తుల్లో దివ్య విజయం సాధించారు. చివరి టైబ్రేకర్‌లో దివ్య తెల్లపావులతో బరిలోకి దిగారు. 2025 ఫిడే మహిళల ప్రపంచ కప్ ఫైనల్స్‌కు చేరిన తొలి క్రీడాకారిణిగా ఆమె నిలిచిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదే టోర్నీలో విజేతగా ఆవిర్భవించిన తొలి క్రీడాకారిణి కూడా ఆమే. ఫైనల్స్‌లో దివ్య 1.5 పాయింట్లు.. కోనేరు హంపి 0.5 సాధించారు. ఆదివారం జరిగిన మ్యాచ్‌ల్లో కోనేరు హంపీ తీవ్రమైన పోటీ ఇచ్చారు. దీంతో ఫలితం నేడు టైబ్రేకర్‌కు చేరింది. నిన్న జరిగిన మ్యాచ్‌లో దివ్య కూడా దూకుడుగానే ఆడింది. ఓ దశలో హంపీని ఒత్తిడికి గురి చేసింది. తాజా విజయంతో దివ్య గ్రాండ్ మాస్టర్ హోదాను అందుకొన్నారు. దీంతో భారత్‌లో ఈ హోదా అందుకొన్న 88వ వ్యక్తిగా నిలిచారు. మహిళల ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన దివ్యను మాజీ ప్రపంచ ఛాంపియన్ విశ్వనాథన్ ఆనంద్ అభినందించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ''ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచినందుకు అభినందనలు దివ్య. ఉక్కంఠ భరితమైన పోరు. కోనేరు హంపీ కూడా మంచి ఆటతీరు.. పోరాటస్ఫూర్తిని కనబర్చారు. భారత చదరంగానికి సంబరాలను తెచ్చిన విజయం ఇది.

**నవతరం మొదలు..**

దివ్య దేశ్‌ముఖ్ హంపీతో పోలిస్తే పెద్దగా అనుభవం లేని క్రీడాకారిణి. నాగపుర్‌కు చెందిన 19 ఏళ్ల దివ్య.. సీనియర్ విభాగంలో ఆడిన టోర్నీలు కూడా తక్కువే. ఈ టోర్నీ ఫైనల్స్ ముందు వరకు గ్రాండ్‌మాస్టర్ హోదా కూడా అందుకోలేదు. 2021లో ఇంటర్నేషనల్ మాస్టర్ హోదాను పొందిన ఆమె 2023లో ఆసియా ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచింది. ఒలింపియాడ్‌లో మూడు పసిడి పతకాలు కూడా ఆమె ఖాతాలో ఉన్నాయి. గతేడాది తొలిసారి 2500 ఎలో రేటింగ్‌ను అందుకుంది. దూకుడైన ఆటతో గ్రాండ్‌మాస్టర్లను కంగుతినిపిస్తోంది. తాజాగా ప్రపంచకప్‌లో తనకన్నా మెరుగైన రేటింగ్ ఉన్న ద్రోణవల్లి హారిక (క్వార్టర్‌ఫైనల్), జు జినర్ (ప్రిక్వార్టర్స్) పై నెగ్గడమే ఇందుకు ఉదాహరణ. సెమీస్‌లో మాజీ ప్రపంచ ఛాంపియన్ జాగ్‌యిపై గెలవడం ఆమెను మరో మెట్టు ఎక్కించింది. దివ్య దేశ్‌ముఖ్ కోనేరు హంపి మ్యాచ్ నేపథ్యంలో గత మూడు రోజులుగా వార్తలు గూగుల్ ట్రెండ్స్ ట్రెండ్ అవుతూనే ఉన్నాయి. ఈ రోజు దివ్య విజేతగా నిలవడంతో ఆమె పేరు, విషయాలు ట్రెండింగ్‌లో ఉన్నాయి.

## '8 వసంతాలు' ఓ థెరపీ.. బాధ పోగొట్టింది: దర్శకుడు ఫణీంద్ర




హైదరాబాద్: తాను తెరకెక్కించిన తాజా చిత్రం '8 వసంతాలు' కొందరి బాధ పోగొట్టిందని దర్శకుడు ఫణీంద్ర అన్నారు. అది ఓ థెరపీగా పని చేసిందన్నారు. ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. తన ప్రయాణాన్ని గుర్తుచేసుకున్నారు. ''నాకు, ఈ సినిమా నిర్మాతల మధ్య మనస్పర్థలొచ్చాయంటూ ప్రచారం జరిగింది. అది క్రియేట్ చేసిన వారు ఈ విజువల్స్ చూస్తే (ప్రొడ్యూసర్ రవిశంకర్ కలిసి వేదికను పంచుకోవడం) నిరుత్సాహపడతారు. ఆ రాసేదేదో సృజనాత్మకంగా రాసి ఉంటే బాగుండేది'' అని అన్నారు. ''వరంగల్‌లో పుట్టిన నేను కరీంనగర్‌లో విద్యాభ్యాసం పూర్తిచేశా. చదువులో ముందుండేవాడిని. అప్పట్లో సినిమాలపై ఆసక్తిలేదు. తర్వాత అవగాహన కలిగింది. ఓ స్నేహితుడి వల్ల పుస్తక పఠనంపై ఇష్టం పెరిగింది. నా జీవితం మారేందుకు ఎన్నో పుస్తకాలు దోహదపడ్డాయి. క్రిస్టోఫర్ నోలన్ వంటి దర్శకుల ప్రభావం నాపై ఉంది. ముందుగా 'బ్యాక్‌స్పేస్' అనే షార్ట్‌మూవీ తీశా. ఆ తర్వాత 'మధురం'. నేనెప్పుడూ ఫస్ట్ క్లైమాక్స్‌పై దృష్టి పెడతా. అది ఓకే అనుకున్నాక మిగతా స్టోరీ రాస్తా'' ''జీవితమంటే యుద్ధం అని నా అభిప్రాయం. '8 వసంతాలు'లోని పాత్రలు అంతర్గతంగా యుద్ధం చేస్తూనే ఉంటాయి. సాహిత్యం అంటే.. నిన్ను నీకు పరిచయం చేసేది. నా ఉద్దేశంలో సినిమా అంటే వ్యక్తీకరణ. కలెక్షన్స్ బాగానే వస్తున్నాయిగానీ సినిమాకి ఉండే అసలైన పవర్ ఇప్పుడు పెద్దగా తెలియట్లేదు. '8 వసంతాలు' కొందరి బాధను పోగొట్టింది. ఓ థెరపీగా పని చేసింది. నాతో స్వయంగా పంచుకున్నారు'' అని పేర్కొన్నారు. అనంతిక సనీల్‌కుమార్, హనురెడ్డి, రవితేజ దుగ్గిరాల ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా ఇది. జూన్‌లో థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ప్రస్తుతం ఓటీటీ 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతోంది.

# సినిమా

# రకుల్ సన్‌షైన్

రకుల్ ప్రీత్ సింగ్.. తెలుగు ప్రేక్షకులకు పరిచయం అక్కర్లేని పేరు. ఇండస్ట్రీకి వచ్చిన అతి తక్కువ టైంలోనే ఈ ముద్దుగుమ్మ మంచి స్టార్ డమ్ తెచ్చుకుంది. అంతేకాకుండా తన అందం, అభినయంతో కుర్రకారు మనసును గెలుచుకుంది. 'కెరటం' మూవీతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ పంజాబీ భామ.. 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్'తో హిట్టు అందుకుంది. లౌక్యం, పండగ చేస్కో, బ్రూస్‌లీ, నాన్నకు ప్రేమతో, సరైనోడు, ధ్రువ చిత్రాలతోనూ అలరించింది. ఆ తర్వాత ఆమె చేసిన స్పైడర్, మన్మథుడు, చెక్ చిత్రాలు డిజాస్టర్లు కావడంతో తెలుగు మేకర్స్ రకుల్‌ను పట్టించుకోవడం మానేశారు. దీంతో బాలీవుడ్ కి వెళ్లినా ఈ బ్యూటీ జాతకం మారలేదు. బాలీవుడ్ నటుడు, నిర్మాత అయిన జాకీ భగ్నానీతో ప్రేమలో పడి పెద్దల అంగీకారంతో వివాహ బంధంలోకి అడుగు పెట్టింది. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో పెద్దగా సినిమాలు లేకపోయినా సోషల్‌మీడియాలో మాత్రం యాక్టివ్‌గానే ఉంటుంది. నిత్యం గ్లామర్ షో చేయడంతో పాటు తన వ్యక్తిగత విషయాలను అభిమానులతో పంచుకుంటుంది. తాజాగా రకుల్ తన ఇన్‌స్టాలో కొన్ని పిక్స్ షేర్ చేసింది. అందులో గోల్డెన్, ఎల్లో కలర్ అవుట్ ఫిట్‌లో ప్రకాశవంతంగా మెరిసిపోతుంది. స్టైలిష్‌పోజులిస్తూ మరింత ట్రెండీగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్‌అవుతున్నాయి.



# ది షిఫ్ట్ లిస్ట్‌లో దీపిక



ప్రముఖ మ్యాగజైన్ 'ది షిఫ్ట్' ప్రకటించిన ప్రభావవంతమైన మహిళల జాబితాలో దీపిక నిలిచారు. క్రియాశీలత, సృజనాత్మకత, నాయకత్వం.. తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని రూపొందించిన ఈ ప్రెస్టీజియస్ జాబితాలో డెమి మూర్, రాచెల్ మెక్ఆడమ్స్, ఎమిలీ బ్లంట్ వంటి ప్రముఖ హాలీవుడ్ తారలతో పాటు మొత్తం 35 మంది ప్రముఖులు ఉన్నారు. అయితే, భారతదేశం నుంచి ఈ గౌరవం దక్కించుకున్న తొలి నటిగా దీపిక చరిత్ర సృష్టించింది. ఇది కేవలం ఆమె వ్యక్తిగత విజయం మాత్రమే కాదు, భారతీయ సినీ ప్రపంచానికి ఒక గొప్ప గుర్తింపు.ఇక ఇదే గౌరవం బాలీవుడ్ సూపర్‌స్టార్లు షారుక్ ఖాన్, అమీర్ ఖాన్, సల్మాన్ ఖాన్ లాంటి నటులకు ఇప్పటి వరకు దక్కకపోవడం గమనార్హం. దీపిక తన అంతర్జాతీయ గుర్తింపు, ప్రత్యేకతతో ఈ ఘనతను అందుకోవడంతో తన స్థాయిని మళ్లీ నిరూపించుకుంది. నటిగా దాదాపు 20 ఏళ్లుగా రాణిస్తున్న దీపిక అల్లు అర్జున్ హీరోగా అట్లీ తెరకెక్కిస్తున్న చిత్రంలో కథానాయికగా ఎంపికైన విషయం తెలిసిందే.



సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ నిరంతరం సోషల్ మీడియాలో ఉంటుంది. ఆమె నటిగా అరంగేట్రం చేస్తుందని చాలామంది భావించారు కానీ ఆమె అలాంటి ప్రయత్నం చేయలేదు. అయినప్పటికీ, సారా సోషల్ మీడియాలో గొప్ప గ్లామర్‌ను ప్రదర్శిస్తుంది, అప్పడప్పుడు అభిమానులను ఆకర్షిస్తుంది.

# పైరసీ చేస్తే మూడేండ్ల జైలు



పైరసీ భూతాన్ని అరికట్టేందుకు కేంద్రం చర్యలు ప్రారంభించింది. ఈ మేరకు సినిమాటోగ్రఫీ చట్టాన్ని సవరిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని కేంద్ర సమాచార ప్రసారశాఖ సహాయ మంత్రి ఎల్ మురుగన్ వెల్లడించారు. చట్ట విరుద్ధంగా చిత్రాలను రికార్డు చేయడం, ప్రసారం చేయడం నేరమని పేర్కొన్నారు. అలా చేసిన వారికి మూడేండ్ల జైలు శిక్షపడుతుందని అన్నారు. నిర్మాణ వ్యయంలో మూడు శాతం వరకు జరిమానా కట్టాల్సి ఉంటుందని చెప్పారు. గతంలో మూడు నెలల జైలు, రూ. 3 లక్షల జరిమానా ఉండేదని అన్నారు. దానిని సవరించినట్టు చెప్పారు.

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net
Mobile No. 98660 19778, 89789 60131.